గోల్కొండ పత్రిక చందా రేట్లు

[illegible] సంవత్సరానికి	రూ. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా ప్రతి	7 పైసలు
అదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోల్కొండ పత్రిక

ఉర్దూ [illegible] 102111 [illegible] సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd. No. H. 93

కంపుటి 19 సంచిక: 158 ** హైదరాబాదు మంగళవారం 28-6-1966 ** 4 పేజీలు 7 పైసలు

ప్రకటన

సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా గడ్డిఅన్నారంలో యున్న రెండు ఇండ్లు ఇం.నెం. 16-11-689 మరియు 16-11-690 గలవి శ్రీ చిలుగూరి పెద్దిరెడ్డి S/o శ్రీ చిన్న రామిరెడ్డి మరియు శ్రీ చిలుగూరి బుచ్చిరెడ్డి S/o శ్రీ చిన్నరామిరెడ్డి గారలవి కాని గడ్డి అన్నారం నివాసియగు శ్రీ చిలుగూరి చంద్రమ్మ భర్త శ్రీ చిలుగూరి మల్లయ్య- మానమ్మకిలేదని అమ్మడమగుచున్నది. వీనిలో భాగము లేదు. ఆదురంగ పై వెంకటల ఇండ్లను ఎవ్వరూ కొన గూడదు. అట్లుఅరిగినచో గల్గుహక్కుదారులకు వారేబాధ్యులగుదురు.

ఇట్లు
చిలుగూరి పెద్దిరెడ్డి
చిలుగూరి బుచ్చిరెడ్డి

తేది 27.6.66
గడ్డిఅన్నారం, హైదరాబాద్.

భారత నౌకాదళ ఆధునికీకరణ

పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినదని వైస్ అడ్మిరల్ చటర్జీ వివరణ

కోయంబత్తూర్, జూన్ 27

అత్యంత ఆధునిక పద్ధతులలో భారత నౌకాదళాన్ని అభివృద్ధి పరచ కాలికి ప్రభుత్వం పథకాన్ని ఆమోదించినదని భారత నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ ఎ. కె. చటర్జీ నేడు పత్రికలవారికి తెలిపారు.

రక్షణమంత్రి ప్రభుత్వం నౌకాదళ ఆధునికీకరణపట్ల శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. రూపాయి మూల్యము తేడు విలువతగ్గింపు ప్రధానం నౌకాదళ విస్తరణ కార్యక్రమంపై పథకాలు అని ఒక విశేషం ప్రశ్నించగా కేంద్ర రక్షణ మన అన్ని అవసరాల కన్నా ప్రాధాన్యమయినదని ఈ కార్యక్రమానికి విశేషమాంక ద్రవ్యం కొరత అడ్డు కాదని శ్రీ చటర్జీ చెప్పారు. సముద్ర మార్గమునుండి మనదేశానికి శత్రుల ప్రమాదం లేకున్నా మనకోస్తా తీరపు అడమాన్ నికోబార్ దీవుల కక్షణకు తగుచర్యలు చేయాల్సి ఉన్నదన్నారు తీరప్రాంతాలపై మేరిన్ కమాండోలు పంపాడినప్పుడు ఇక్కడ పాకిస్తాన్ విషయం తేల్చాల్సిన్నప్పుడు నౌకాదళానికి మిన్న అయిన దన్నారు. మన నౌకాదళానికి నౌకలు పనిమేరిన్ లు పంపాడినప్పుడు అడుకాయన్నారు.

విశాఖపట్నంలోని నౌకానిర్మాణ కర్మాగారంలో నౌకల మరమ్మతు లయి నౌకాదళం విస్తరణ సంపూర్తి కరముగా జరుగుతున్నదని తొంబాయి నౌకల మరమ్మతుకు పెద్ద స్థావరముగా ఉండగలదని వైస్ అడ్మిరల్ చటర్జీ చెప్పారు. మన నౌకాదళానికి రక్షణ పొరలాలు కాగా ఉన్నాయని ఎట్టి దురాక్రమణ ప్రమాదాన్ని అయినా ఎదుర్కొనే సమర్థంగా ఉన్నదని మనకుగల సముద్రతీరం పెద్దది కాబట్టి మనం ఎక్కువ నౌకాదళ శిక్షణ పొందవలసి ఉన్నదని అన్నారు. అండమాన్ నికోబార్ దీవులలో గూడా నౌకాదళం పెంచబడుతున్నది.

విజయవాడలో ఈనెల 25 ప్రధాని శ్రీమతి గాంధి పెద్ద బహిరంగసభలో పాల్గొనారు.

గమనిక

నాలి నేటాదరి సందర్భముగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక తెలుపకపడని పాఠకులుగమనింపప్రార్థన.

ఇట్లు
మేనేజరు
గోల్కొండ పత్రిక

ఢిల్లీకి, మరికొన్ని గ్రామాలకు భూకంపపు తాకిడి

అంబాలా, ఢిల్లీలలో పలు భవనాలు కీటలు వారిన వైనం

న్యూఢిల్లీ, జూన్ 27

ఢిల్లీ మరియు ఉత్తరభారతంలోని అంబాలా చండీగఢ్, లోన్, కాన్పూరువంటి మరికొన్ని పట్టణాలకు నేటి మధ్యాహ్నం భూకంపపు తాకిడి తగిలింది ఢిల్లీలో చాలాభవనాలకు పగుళ్లు చూపినవి.

ఢిల్లీ 4.12 నిమిషాలకు తిరిగి 4.30 ఉతాకిడి కగిలి ది. మొదటి తాకిడి స్వల్పంగానున్నా రెండవది తీవ్రమైనదే ఉరెండవ తాకిడి 45 సెకండ్లు పట్టినప్పుడు ఈ భూకంపపు తాకిడి దర్వాజాలు కిటికీలు ఊగిసలాడినవి. చాలా ఇండ్లు భవనాలనుండి ప్రజలు భయభ్రాంతులై వీధులలోకి పరుగెత్తారు. చాలాభవనాలకు పగుళ్ళు చూపినవి. కొన్ని పెద్దగానే కీటలు వారినవి. పార్లమెంటుబిల్డింగులో గల భవనాలపై పెంటుకమందు పగుళ్ళుపడ్డ దనిపించి. అదురుపాటుకు పార్లమెంటు బిల్డింగులో ప్రభుత్వకార్యాలయాలలోపని చేసే ఉద్యోగులు బందలాడియటకు వచ్చారు. ఇతరపరకు ఢిల్లీనగరపు పశ్చిమభాగంలోగూడా భవనాలు కూలి ప్రాణనష్టం జరిగినట్టు వర్తమానము రాలేదు. ఈభూకంపపు కేంద్రం వాయవ్య భారతంలో ఎక్కడోఉంటుందని తలుస్తున్నారు.

అంబాలా పట్టణములో ప్రధాన పోస్టాఫీసుగల రెండతస్తుల భవనం పైన్నకూలిపడింది. మరికొన్ని భవనాలు కీటలువారాయి.

సహకారశాఖనుండి 10 మంది సీనియర్ ఇనస్పెక్టర్లు

హైదరాబాద్, జూన్ 27

1966 లో సహకారశాఖలోకి నేరుగా తీసుకొనబడిన సీనియర్ ఇనస్పెక్టర్లలో 140 మందిని ఒక ప్రాంతం వారికే ఉద్యోగాలనుండి తొలగించడం పై సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి ఒక మెమొరాండాన్ని సమర్పించారు ప్రమోషన్ కాలంలో డిపార్టుమెంటల్ పరీక్ష పాస్ కావడం కు వీరు ఉద్యోగంనుండి తొలగింపబడినారు. 1966 నుండి ఒకసంవత్సరం వీరి ప్రమోషన్ కాలాన్ని పొడిగించవలసిందిగా మంత్రి గారికి మెమొరాండములో కోరబడినది

19వ ప్రధాని బొంబాయిలో

బొంబాయి, జూన్ 27

బుధవారము 29వ తేదీన ఒకరోజు మజాంపయి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి బొంబాయికి విస్తున్నారు.

రాయలసీమలో ఆకలిచావులు

గవర్నర్ ప్రసంగంపై రెండవనాటి చర్చలో వెల్లడి

హైదరాబాద్, జూన్ 27

ఈ మధ్య చిత్తూరుజిల్లా మదనపల్లి జిల్లాలలో ఇద్దరు ఆకలి చావులకు గురిఅయినారని శ్రీధి. సీతారామయ్య (కా.పె.) నేడు రాష్ట్రపాలనసభలో తెలిపారు.

గవర్నర్ ప్రసంగంపై అభివందన తీర్మానంమీద జరుగుతున్న చర్చలో పాల్గొంటూ వీరు రాయలసీమ ముఖ్యముగా మదనపల్లి కాలూకాలో కరువు పరిస్థితి నెర్పడిందని మదనపల్లి కాలూకాలోని కొన్ని గ్రామాలలో ప్రజలు పెట్ల అమ్మలిసి అమ్ముకున్నారని పరిస్థితి ఇంతకు మించగా ఉన్నా జిల్లాకలెక్టర్ గంజిలేం కాలను ఎదుకు ఏర్పాటు చేయడం ఇహమాహ్వానంగా ఉన్నదన్నారు.

నేడు రాయలసీమ కరువు పరిస్థితికి కారణ విజయవాడ అగ్ని ప్రమాదాలు అదన ఉక్కుకర్మాగారం దేటితర్పలో ప్రాధాన్యం వహించాయి. శ్రీయుతులు కె. గోవిందరావు కె.పట్టాభిరామయ్య (కా)సత్యనారాయణ (కా)సత్యనారాయణ (కా) విశాఖపట్టణములో అదన ఉక్కుకర్మాగార స్థాపన గూర్చి ప్రధానిచేత ప్రకటన చేయాలా నిర్దుష్టాహారంగా నిష్పక్షపాత అవకాశం ఉన్నదన్నారు

ఉక్కుకర్మాగారస్థాపనకు అర్హత కలుగు కక్కుకర్మాగారాలు ఉన్నాయనే కారణంతో అర్థశేరి మూడు చిన్న కర్మాగారాలకోసం అర్థంత ఒక పెద్ద ప్రాజెక్టును అవుతుందన్నారు.

కేంద్రప్రభుత్వం విశాఖలో ఉక్కుకర్మాగారాన్ని స్థాపించే విషయంలో తగు ప్రకటన చేయకపోతే రాజీనామా ఇస్తానన్నారు

విశాఖ పట్టణానికి ఉక్కుకర్మాగారాన్ని రాష్ట్రప్రభుత్వం స్థాపించాలని సభ్యులు కోరారు.

మామ పరిస్థితుల నివారణకు ప్రభుత్వం వెంటనే కార్యక్రమ చర్యలు తీసుకోవాలని కోరారు.

రాయలసీమలో పడిపోతుల చావులు ప్రభుత్వం కార్యక్రమాలని విపోటు ఇరిగేషన్ పై విస్తృతి పరిశీలన చేయాలని పి. రాంగోపాల్ నాయుడు కోరారు.

ఇ.జగన్నాథరెడ్డి (కాం) తుంగభద్ర ఎగువకాలువ కెంపదపడకను చేపట్టాలని కోరారు.

పి. గుర్యయ్య (కాం)పరిశ్రమలను పట్టణాలలో ఏర్పరచేటందు పి.పి ప్రదేశాలలో ఏర్పరచాలన్నారు.

పి.పి ఎల్.వాసాయణ (ఇం) పిలిచి పర్యటన ప్రయోజనాలు పాల్గొన్న విశేషించాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఇందువల్లవారు దొడ్డి తోవన ప్రాప్తిమ చేసుకుంటూరన్నారు.

రామస్వామిచౌదరి (కాం) పోలం పాడు వంశధారా ప్రాజెక్టులకయి కేంద్రం నుండి అవసరముగా నిధులను సంపాదించాలని విపోటు ఇరిగేషన్ అధికారి ఎక్కువ కృషి చేయాలని కోరారు.

శ్రీసత్యనారాయణ (కాం) కాకినాడ పరాహ కాండర పదుల పరదల నిర్మాణానికి రిజర్వాయర్ నిర్మాణాలని సూచించారు ఇవన్నీ విశాఖపట్టణము జిల్లాలో ఉన్నాయి. ఎం.రామగోపాల రెడ్డి (కే.కె.) ప్రభుత్వపక్షము నిధానాలపల్ల అవకతవకలు ఏర్పడుతున్నాయన్నారు.

బస్సు కాలి 40 మంది ప్రయాణీకుల మృతి

ఆగ్రా, జూన్ 27

ఢిల్లీ నుండి సహరు అహంగీరాబాదులమధ్య గతశనివారం రాత్రి ఒక బస్సు కు నిప్పంటుకొని 40 మంది చనిపోయారు. ముప్పది మందికిపైగా తీవ్రంగా గాయాలయినవి. బస్సు పూర్తిగా భస్మమైపోయి ది. బస్సుపైన తీసుకొనిపోతున్న పెట్రోలు లోపలి కారిందని ఒక ప్రయాణీకుడు తెలియక కాలుతున్న బీడీ పడవేయగా నిప్పంటుకున్నదని తెలుస్తున్నది. ఈ బస్సులో మొత్తం 100 మంది ప్రయాణీకులు ఉన్నారట. గాయపడినవారు ఆస్పత్రిలో చేర్పబడినారు.

ఎడపల్లివద్ద ఘర్షణలో ముగ్గురి మృతి

(మా విలేకరి)

నిజామాబాద్, జూన్ 27

నేడు బోధన్ నుండి నిజామాబాదుకు వస్తున్న ఒకలారీలో ప్రయాణిస్తున్న ముగ్గురు నిక్కులు లారీసర్వీస్లో యడపల్లివద్ద కెపోలా రోడ్ పై కాగినడు కున్నారని వారిని జీపులో వచ్చి యడపల్లి గ్రామానికి బాదుకొట్టగా అతను గ్రామంలో కెళ్ళి కొందరిని పిలుచుకొనివచ్చాడని ఇరువర్గాల ఘర్షణలో నిక్కులు కత్తితో తనపోట్ఘర్షణ పడిన వ్యక్తిని చంపారు. చానిపై గ్రామస్థులు నిక్కులను తరిమి ఇద్దరిని చంపారని మూడవ నిక్కులు గాయాలు తగలగా ఆస్పత్రిలో చేర్చారని తెలుస్తున్నది. చనిపోయిన నిక్కుల పేర్లు తోగిందర్ సింగ్, అవ్వరి సింగ్.

జస్టిస్ గోపాలకృష్ణన్ నాయర్ మృతి

హైదరాబాద్, జూన్ 27

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ గోపాలకృష్ణన్ నాయర్ నేటిమధ్యాహ్నం మరణించారు. వీరి వయస్సు 55 సంవత్సరాలు వీరు ప్రస్తుతాన్నం పడుకున్నారు. నిద్రలోనే కాలధర్మం చెందారు. వీరికి భార్య ఒక కుమారుడు పుట్టారు కూతుళ్లు గలరు.

పంజాబ్ గవర్నర్ ప్రమాణ స్వీకారం

చండీగఢ్, జూన్ 27

నేడు సాయంత్రం పంజాబ్ గవర్నరుగా నియుక్తమైన ధర్మవీర పదవీ ప్రమాణస్వీకారంచేశారు. పంజాబ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మెహర్ సింగ్ ఈప్రమాణస్వీకారాన్ని చేయించారు.

కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

ప్రయత్నం జరుగుతున్నదని ఆర్థిక మంత్రి వెల్లడి

హైదరాబాద్, జూన్ 27

అంధ్రప్రదేశ్ ఎరువుల కార్పొరేషన్ యు.ఎస్. పథకంలో కాకినాడలో ఎరువులఫ్యాక్టరీ ఏర్పరచుటకు ప్రయత్నిస్తున్నదని రాష్ట్ర పరిశ్రమల ఆర్థిక శాఖ మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి తెలిపారు. ఈఫ్యాక్టరీస్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారాన్ని ఇస్తున్నదన్నారు. శాసన సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ సమాచారాన్ని మంత్రి వెల్లడించారు.

విజ్ఞేష్ల బ్లాక్ సమితి అధ్యక్షుడు

మహబూబ్‌నగర్, జూన్ 27

రాజీనామా ఇచ్చిన కె.జగన్నాథరెడ్డి స్థానానికి విజ్ఞేష్ల బ్లాక్ సమితి అధ్యక్షునిగా జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యుడు వి.వి గౌడ్ ఎన్నికయినారు.

ఐరోపాలో రక్షణ శక్తి తగ్గకుండా అమెరికాయత్నం

మెక్‌నమారా వివరణ

వాషింగ్టన్, జూన్ 27

అమెరికా, అగ్నేయాసియాకు పథకం ప్రకారం సేవలను పంపుతూ కూడా ఐరోపాలో శక్తి తగ్గకుండా నిలబెట్టగలదని రక్షణమంత్రి రాబర్టు మెక్‌నమారా ఇటీవల స్పష్టపరిచారు.

"అమెరికా "ప్రస్తుత పరిస్థితులలో" తన సైనిక శక్తిని తగ్గించాలనుకొనటం లేదని కూడా ఆయన చెప్పారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు పనిచేత రక్షణాంశం నుండి ఫ్రాన్సు ఉపసంహరించుకొన్నందువలన అవ్యక్త రక్షణశక్తి ఏ విధంగానూ తగ్గిపోనదదన్నారు శ్రీ మెక్‌నమారా.

అమెరికా నెలకో జాతీయప్రదర్శన అంతర్జాతీయ ఆకర్షణమవ్యవహారాల ఉపసంఘం ఎదుట సాక్ష్యమిస్తూ శ్రీ మెక్‌నమారా ఈ విషయాలుచెప్పారు. ఈ ఉపసంఘం ప్రస్తుతం నేటో (ఉత్తర అట్లాంటిక్ సంధి) ఎదుర్కొంటున్న సమస్యలను గురించి విచారణ జరుపుతున్నది.

నేటో పరిస్థితి గురించి కూడా ఈ ఉపసంఘం పరిశీలన జరుపుతున్నది. మాజీ కోశాధికారి మంత్రి సి. డగ్లస్ డిల్లన్ మంగళవారంనాడు ఈ సంఘం ఎదుట సాక్ష్యం చెబుతూ ప్రస్తుత పరిస్థితి "మొత్తం అట్లాంటికుసంధిలో ప్రతిష్టంభన" కాదు అన్నారు.

అట్లాంటికు సంధి అంటే "పశ్చిమ ఐరోపా, ఉత్తర అమెరికా కేంద్రాలు సమస్త సహకార ప్రయత్నాలూ" అని దీనికి అర్థమన్నారు అయితే నేటి పరిస్థితి నేటో కేంద్రం కాదన్నారు.

ప్రొఫెసర్ సమ్యుల్ హంటింగ్టన్ మాట్లాడుతూ ఈ అంశం చాలాతీవ్రమైనదని, ఇందులో అమెరికా మంత్రికూడా భాగంవుందని, ఈ విషయంపై సత్వరముగా దర్యాప్తు జరిపించి దర్యాప్తు నివేదికను శాసనసభకు సమర్పించాలని డిమాండ్ చేశారు.

గౌరవ పదవి

శాసనసభ్యుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వడమైనది. వారి స్థానంలో గౌరవ పదవి కలిగి ఉండగలరని ఆశించి వారిని ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలు తమ ప్రతినిధిని కోల్పోయినందుకు బాధపడుతున్నారు. వారి స్థానంలో ఎన్నికయిన శ్రీ కె. రాజారెడ్డి గారికి మా అభినందనలు.

ప్రధానితో కాశ్మీర్ ముఖ్యమంత్రి సంప్రదింపులు

న్యూఢిల్లీ, జూన్ 27

జమ్మూ కాశ్మీర్ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలపై పాకిస్తాన్ పరిణామాల్ల కార్యకలాపాలగురించి కాశ్మీర్ ముఖ్యమంత్రి జి.ఎం.సాదిక్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చించారు. సాదిక్ ప్రధానిని నేడు రెండుమార్లు కలిశారు కాశ్మీర్ అభివృద్ధికార్యాక్రమాలు సంతృప్తికరంగా ఉన్నాయి. ఉపముఖ్య మంత్రి రక్షణమంత్రి కాశ్మీరుకు వెళ్ళి వచ్చారు.

విజ్ఞేష్ల బ్లాక్ సమితి అధ్యక్షుడు

మహబూబ్‌నగర్, జూన్ 27

రాజీనామా ఇచ్చిన కె.జగన్నాథరెడ్డి స్థానానికి విజ్ఞేష్ల బ్లాక్ సమితి అధ్యక్షునిగా జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యుడు వి.వి గౌడ్ ఎన్నికయినారు.

"నౌఖ్ పహాడ్" ఆక్రమణ ఆర్తనాదం:

రెవిన్యూబోర్డు సభ్యునిచే దర్యాప్తు జరిపించడానికి అంగీకారము

శాసన సభలో ప్రతిపక్షాల ప్రశ్నల పరంపర

హైదరాబాద్, జూన్ 27

హైదరాబాద్ నగరంలోని "నౌఖ్ పహాడ్"పై పోలీసులు చట్టవిరుద్ధంగా ఆక్రమించుకొన్న వ్యక్తుల విషయం నేడు తిరిగి శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. పార్లమెంటు సభ్యులు రాజారామేశ్వరరావు (కాంగ్రెస్) తదితరవ్యక్తులు అక్రమంగా అగుట్టపై స్థలాన్ని అక్రమించుకున్నారని సభ్యులు ఆరోపించారు.

ప్రశ్నల సమయములో ప్రస్తావనకు వచ్చిన ఈవిషయాన్ని ఒక రెవెన్యూ బోర్డు సభ్యుడే విచారణచేసి నివేదిక ప్రతిపక్షసభ్యులు డిమాండ్ చేశారు అక్రమాన్ముఖ్యమంత్రి శ్రీ కె.బ్రహ్మానందరెడ్డి, రెవెన్యూమంత్రి శ్రీ యస్ రామచంద్రారెడ్డి విచారణ జరిపించగలమని హామీ ఇచ్చారు.

శాసనసభకు ఎదురుగావున్న నౌఖ్ పహాడ్ పై రాజారామేశ్వరరావుగారి కి చెందిన భవనం గురించి శ్రీ పి.రామగోపాలనాయుడు ప్రశ్నించారు.

రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ ఈపహాడ్ పై స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొన్న వ్యక్తులను ఖాళీచేయవలసిందని భూమి అక్రమ ఆక్రమణచట్టం సెక్షన్-7 ప్రకారం నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. అతర్వాత ఆయావ్యక్తులు అందించిన నోటీసులపై అందిన జవాబులను తహశీల్దార్ పరిశీలించారు. ఈ అక్రమ ఆక్రమణదారులను తొలగించడానికి సెక్షన్-7 క్రింద ఆదేశాలు జారీచేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

ఈసమాధానం విన్నతర్వాత సభ్యులు సప్లిమెంటరీ ప్రశ్నలవర్షంకురిపించారు రెవెన్యూమంత్రి వివరంగా జవాబిస్తూ ఈపహాడ్ పై ఒక ఎకరం స్థలాన్ని 88 మంది అక్రమంగా ఆక్రమించుకున్నారని చెప్పారు. ఈఆక్రమణదారులు మొదటగా ఈస్థలము తమదేనని అన్నారు విచారణ జరపగా ఈస్థలాన్ని తమకు తహశీల్దారు నోటీసులు జారీచేస్తున్నారని మంత్రి తెలిపారు.

ఈ ఆక్రమణదారులను తొలగించడానికి తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసివుంటుందని హెచ్చరించారు.

రెవెన్యూమంత్రి ఈఆరోపణను తీవ్రముగా ఖండించారు తీవ్ర విషయంపై తాను ఎలాంటి జవాబులను జారీచేయలేదని తెలిపారు.

శ్రీ రామిలాల్ తన ఆరోపణకు కట్టుబడివుంటానని తెలుపుతూ మొదట ఈ విషయమై ప్రభుత్వం 32ఎకరాల స్థలం ఆక్రమించుకోబడిందని ప్రకటించిన అంశాన్ని జ్ఞాపకంచేశారు. తర్వాత ఆ స్థలాన్ని 6 ఎకరాలని, అతర్వాతమళ్ళీ ఇప్పుడు 450 తదరపుగజాలని ప్రకటిస్తున్నారని ఆయన విమర్శించారు.

ఈస్థలంపై వివిధ స్థాయిలలో వివిధ అధికారులు పరిశీలించారని, తనపై ఆరోపణలను రికార్డు చేయాలని కోరారు.

దీనిపై శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (కమ్యూ) శ్రీ రామిలాలను సమర్థిస్తూ మంత్రిగారు రాజారామేశ్వరరావుకు కప్పిపుచ్చుతున్నారని. ఈ విషయమై దర్యాప్తు నివేదికను శాసనసభకు సమర్పించాలని డిమాండ్ చేశారు.

స్పీకర్ సూచన

స్పీకర్ శ్రీ జి.వి. మల్లారెడ్డి అప్పుడు తీర్పుచేయకుండా ప్రశ్నలు విచారణ జరిపిన అధికారులు చెప్పడం చివర అంశాలలో పరిశీలించడంతేదని, మంత్రిగారిపై కూడా వారికి అనుమానాలున్నాయని, విడి సమ్మించని విచారణ జరిపించడానికి రెవెన్యూ బోర్డు సభ్యునితో మళ్ళీ దర్యాప్తు జరిపించడం సమంజసమని సూచించారు.

అతర్వాత ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. కొండయ్యలింగం, శ్రీ టి. హనుమంతరెడ్డి కూడా ఈవిషయంలో మళ్ళీ మొదటి నుండి దర్యాప్తు జరిపించాలని కోరారు.

తరువ

ప్రకటన

[illegible] మూలంగా తెలియ పరచ[illegible] గ్రామం: [illegible] కూరు, [illegible] మరియు పెద్దవెంకట[illegible] సర్వే నెం. 882 [illegible] భాగస్తులము ఇట్టి భూములో పెద్ద వెంకటలక్ష్మారాజు [illegible] తేది 8 మే 1962 [illegible] యవ్వాడు [illegible] వారి భాగం [illegible] ఖరీదు మరియు [illegible] ఉన్నది ఇప్పుడు పెద్ద వెంకటలక్ష్మారాజు [illegible] మరియు [illegible] విరుద్ధము [illegible] మోసముగా [illegible] అభిప్రాయము వెల్లడిచేసి [illegible] తెలియ[illegible] వారైన ఇట్టి వెంకటు కొనగూడదు. [illegible] యములు తీసుకున్నవారికి ఏమి లాభము రాగలదు.

ఇట్లు

చిన్న వెంకటలక్ష్మారాజు

పోస్టు డోకూరు,

మహబూబ్‌నగర్ జిల్లా.

సెంట్రల్ రైల్వే టెండర్

బొలారం టాన్సిస్ షెడ్ పనిలో పనో విం[illegible] హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో నిర్వహణకు కంట్రాక్టర్‌ను నియమించుటకై రైల్వే వారు లోగ్గు వినరల్‌పనో అన్ని విధములైన గుడ్స్ లోడింగ్ అన్‌లోడింగ్, టాన్సిస్‌మెంట్, రిస్యాకింగ్ అండ్ తీసుకొని వెళ్ళే అన్ని పనుల నిర్వహించుటకై 1.8.66 నుండి 3 సంవత్సరములకు కార్మిక సప్లయిర్ 2-7-66 సా॥ 3-0 గం॥ వరకు చీఫ్ కమర్షియల్ మేనేజర్ సెంట్రల్ రైల్వే బిల్డింగ్ టెండర్ నోటీసు ఇవ్వడమైనది. టెండర్లు పరిశీలించునట్టి నిబంధనలతో నిర్ణీతమైన టెండర్ ఫారం మరియు అగ్రిమెంట్ ఫారం పెట్టుటకు రు 2/- (రూపాయి యివ్వనట్టి పైన) చెల్లించి 18.7.66 మధ్యాహ్నం 1.0 గం॥ వరకు చీఫ్ కమర్షియల్ మేనేజర్ సెంట్రల్ రైల్వే బిల్డింగ్ సెంట్రల్ రైల్వే నిర్వహించవలసినది.

అక్టోబర్ 4న బసూటోలాండ్‌కు స్వాతంత్ర్యం

లండన్, జూన్ 27

దక్షిణ ఆఫ్రికాలో బ్రిటిష్ రక్షిత పాలన బసూటోలాండ్‌కు లెసోతోగా అక్టోబరు 4వ తారీఖున స్వాతంత్ర్యం లభించుతుంది. ఈనెల 17వ లండన్‌లో పూర్తి అయిన రాజ్యాంగ సంస్కరణల సమావేశములో ఈ ఒప్పందము కుదిరింది. స్వాతంత్ర్యము లభించ జేయవలసినదిగా బసూటోలాండ్ పార్లమెంటు చేసిన తీర్మానాలను బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించింది.

లెసోతో పర్వతాలతో కూడుకుగల ప్రజాస్వామిక రాజ్యముగా ఉంటుంది. రాజ్యాధిపతి పేరు మూషెట్ లెసోథో. రాజ్యాంగము ప్రకారము పరిపాలనా అధికారములన్నీ రాజ్యాధిపతికి ఉంటవి. అదేగా రాజ్యాంగము నిర్దేశించి కొన్ని సందర్భాలలో మినహా సాధారణముగా మంత్రుల సలహా ప్రకారము వ్యవహరించే రాజుగా రాజ్యాధిపతి వ్యవహరిస్తాడు. ప్రత్యేక సందర్భాలలో ప్రివీ కౌన్సిల్ సలహా ఇస్తుంది రాజ్యాధిపతికి.

రూపాయి విలువ తగ్గింపువల్ల హోయిజరీ పరిశ్రమకు దెబ్బ

న్యూఢిల్లీ, జూన్ 27

ఇంతవరకూ, హోయిజరీ వస్తువుల ఎగుమతులు పెరుగుతూ వస్తున్నవి. ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వము ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఎగుమతులు పెరగటానికి ఉపయోగపడుతున్నట్లు హోయిజరీ ఉత్పత్తిదారులు, వర్తకులు ప్రకటించారు.

రూపాయి విలువ తగ్గింపువల్ల ఎగుమతులకు అవరోధ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంతవరకూ అరిగిన నష్టాలమీద కోటి రూపాయలు వస్తుము రావచ్చని వీరంటున్నారు.

ప్రభుత్వము ఇప్పటికి దృష్ట్యా ఉత్పత్తి ఖర్చులతో సూదిటు కోటి శాతము తగ్గించి తూర్పు యూరపు దేశాలకు అమ్మటానికి ఒప్పందం చేసుకొన్నట్లుకూడా వీరు తెలుపుతున్నారు

తిరిగి ప్రోత్సాహకపథకాలు అమలు జరుపాలని ఈ పరిశ్రమ ప్రతినిధులు కోరుతున్నారు.

చాంద్రమాన వరాహక సం॥
ఆషాఢ శుద్ధ ఏకాదశి
రా 1-18 స్వాతి సా 4 11
రావ 9-46 మొ॥ 1.-22 వరకు
మత్స్య జయంతి ఏకాదశి
(శాలివాహనశకము : 7-4-1888)
28-6-1966 మంగళవారము

చాంద్రమాన విశ్వావసు సం॥
ఆషాఢ శుద్ధ ద్వాదశి
రా 12-54 విశాఖ సా 4.5
రావ 8 8 మొ॥ 9-15 వరకు
(శాలివాహనశకము 8-4-1888)
29-6-1966 బుధ[illegible]

గోలకొండపత్రిక

హైదరాబాదు

1966 జూన్ 28 మంగళవారము

ఆహారమంత్రి వ్యూహం

—(o)—

రూపాయి మూల్యం విలువ తగ్గింపునకు పూర్వమే పెరుగుతున్న ధరలు, ప్రభుత్వ ప్రకటన తర్వాత మరింత వేగముగా పెరుగనారంభించాయి.

గత మూడు వారాలుగా ధరల పెరుగుదలను అరికడతాం అని ప్రభుత్వం ప్రజల వెన్నుచరుస్తూనే ఉంది; ధరలు పెంచవద్దని పరిశ్రమల యజమానులకూ, వర్తకులకూ విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నది వాణిజ్య వర్గాలు, పారిశ్రామికవర్గాలూ ప్రభుత్వ విజ్ఞప్తి వాలించి తాము ధరలు పెరుగకుండా చూడటానికి నిశ్చయించినట్లు, తాటికాయంత అక్షరాలతో ప్రకటనలు చేస్తూ తమ దేశభక్తిని, ప్రజాశ్రేయోభిలాషనూ ప్రకటిస్తూనేవున్నారు

కాని సరుకుల ధరలు అదుపు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి మరికొన్ని వస్తువుల ధరలు స్థిరంగావున్నా, వాటి పరిమాణం తగ్గింది; వాటిని పెట్టెపెట్టెం సైజు మాత్రం స్థిరంగానే ఉన్నది! వీటి ఉత్పత్తిదారులు ఆ విధముగా తమ "దేశభక్తిని" ప్రదర్శిస్తున్నారు.

విదేశీ దిగుమతులతో సంబంధంలేని ఉత్పత్తులధరలు కూడా పెరుగుతూనే ఉన్నాయి. గోంగూర ధరలుకూడా పెరుగుతున్నట్లు శాసనసభలో కాంగ్రెసు సభ్యులు సహితం ఫిర్యాదు చేయటం ఇందుకు నిదర్శనం.

నిరక్షరాస్యులు, అధికధరలు చెల్లించి కొన్ని సరుకులు మార్కెట్టు నుండే మాయమై రెట్టింపు ధరలిచ్చి కొనవలసిన స్థితి ఏర్పడింది

పరిస్థితులు ఇంతగా విషమించిన తర్వాతనైనా, ధరల పెరుగుదలమీద "దాడి" చేయడానికి నిశ్చయించిన ఆహారమంత్రిని అభినందించకుండా ఉండలేం.

ఈ దాడి మూడు దిక్కుల నుండి జరుగుతుంది. 1 సరసమైన ధరలకు సరుకు సరఫరా మంగా అందేట్లు చేయటం; 2. నిత్యజీవితావసరవస్తువులు సమృద్ధిగా మార్కెట్‌లో లభించేట్లు చూడటం; 3. సాధ్యపడినంతవరకు వర్తకులను కఠినముగా శిక్షించటం తమ వ్యూహంగా ఆహారమంత్రి వివరించారు.

దొంగవ్యాపారంచేసి, అధిక లాభాలను ఆర్జించే వారిని శిక్షించటకు దేశరక్షణ నిబంధనలకింద ఒక ఆర్డరును కేంద్ర ప్రభుత్వం జారీచేసింది. దాని ప్రకారం చేస్తున్న తప్పుతనమే విచారించి శిక్షించవచ్చు. లోగడ ఏమిజరిగినా, రూపాయి విలువ తగ్గిపు తర్వాత నయినా ఎందరు దొంగ వ్యాపారులకు కఠినశిక్ష విధించబడింది? ఈ చట్టభయంతో ఎందరుదొంగవ్యాపారులు భయపడి అధికలాభాన్ని మానివేశారు? దొంగ వ్యాపారం, అధికలాభార్జన మాత్రం నిరంతరాయంగా వర్ధిల్లుతున్నది.

ఈ అనుభవాన్నిబట్టి మంత్రిగారి వ్యూహాలోని చివరి యెత్తు ఎంతవరకు పారుతుంది అన్నది అనుమానాస్పదంగా తయారైనది.

ఇక ఆహారమంత్రి వ్యూహంలో మిగిలి ఉన్నది సరుకులు వ్యాయమైన ధరలకూ, సమృద్ధిగా సూచించేట్లు చూడటం.

దేశవ్యాపితంగా వినియోగదారుల సహకార సంఘాలను, డిపార్టుమెంటు స్టోర్సులను పెట్టి, పెద్దయెత్తున నిత్యజీవితావసర వస్తువుల వ్యాపారంగంలో దిగాలని ప్రభుత్వం సంకల్పించింది.

దేశమంతటా మొత్తం 1347 వినియోగదారుల సహకార సంఘాలనూ, 48 డిపార్టుమెంటు స్టోర్సులూ, 87 హోల్‌సేల్ దుకాణాలు ఏర్పాటు చేస్తారు.

ఈ పథకం ప్రకారం మన రాష్ట్రంలో 25 వేల జనాభాగల ప్రతి పట్టణంలోనూ ప్రాథమిక వినియోగదారుల సహకార సంఘాలు ఏర్పాటు చేస్తారు. ఇవి టోకు వర్తకం చేస్తాయి. జిల్లాల కేంద్రాలలోనూ, జిల్లా డివిజనల్ కేంద్రాలలోనూ ఇట్టివి మొత్తం 40 ఏర్పాటు చేయనున్నటుల ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ రిజిస్ట్రారు చెప్పారు.

ఇదికాక హైదరాబాదులో ఒకటి, విజయవాడలో ఒకటి డిపార్టుమెంటు స్టోర్సులు ఏర్పాటు చేస్తారు.

ఈ విషయంలో ప్రభుత్వం తీసికొన్న నిర్ణయం హర్షణీయం.

ధరలు అదుపు చేయుటకు సహకార రంగం చక్కని సాధనము. కాని అవినీతికి, అక్రమ పద్ధతులకి అలవాలమైన నేటి పరిస్థితులలో సహకార రంగం శక్తిమంతంగా పని చేయలేదు.

అవినీతికితోడు అసమర్థులైన పాలకవర్గం కూడా తోడైతే ప్రజలకు అవసరమైన సరుకులు మార్కెటింగ్ సహకార విక్రయశాలలో లభించవు. ప్రస్తుతం పలు సహకారవిక్రయశాలలలో జరుగుతున్నదిదే. ఇందువల్ల వినియోగదారులు బాధపడవలసి వచ్చుచేకాక, దొంగవ్యాపారికి, అధిక లాభార్జనపరులకు చక్కని అవకాశం కల్పించి పట్టవుతుంది.

కనుక ప్రభుత్వం దొంగ వ్యాపారులనూ, అధిక లాభార్జనపరులనూ నిర్దయగా శిక్షించుటేకాక, సహకార రంగంలో అవినీతిని రూపుమాపుటకు కూడా పూనుకోవాలి.

ప్రభుత్వ పథకం ఎంతవరకు జయప్రదమవుతుంది. ధరల అదుపు ఎంతవరకు సాధ్యమవుతుంది అన్న విషయాలు అవినీతి నిర్మూలనకూ, విక్రయశాలలు సరుకును సమృద్ధిగా సప్లయి చేయటానికి ప్రభుత్వం తీసికొనే చర్యలపై ఆధారపడి వుంటుంది

ఇవి బాధ్యతను విస్మరించియో, కర్తవ్య నిర్వహణలో

కాకేంద్ర నగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం భవననిర్మాణ కార్యక్రమానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేశారు, ఉపాధ్యక్షులు శ్రీ ఓ పుల్లారెడ్డి ప్లాను వివరిస్తున్నారు.

దక్షిణవియత్నామ్‌కు గెరిల్లాలకు ఆయుధ సహాయం

కమ్యూనిస్టు దేశాల నుండి వచ్చిన ఆయుధాలను అమెరికన్ కోస్తా గస్తీదళం పట్టుకొన్న వైనం

సైగాన్ జూన్ 27

ఇటీవల కమ్యూనిస్టు దేశాల నుండి దక్షిణ వియత్నాం కమ్యూనిస్టు గెరిల్లాలకు దొంగ రాటుగా ఆయుధ సామగ్రిని చేరవేస్తున్న పడవను అమెరికన్ కోస్తా గస్తీదళం వారు పనికట్టి పట్టుకొన్నారు, సైగానుకు దాదాపు 6 మైళ్ళ దూరంలో కోచీను నది ముఖద్వారమువద్ద చేపల పౌకలాగా నటిస్తూ వస్తున్న ఈ ఆయుధ సామగ్రి పౌనును పట్టుకొన్నారు.

కోస్తా గస్తీదళం వారు ప్రయత్నించగానే ఆ పడవలోని వాళ్లు మరబోటులో తప్పులు ప్రారంభించారు. పడవ మీద పడవేసిన్న చేపల వలల కింద ఈ మరబోటులు దాగి ఉన్నవి. ఆ తరువాత అరిగిన కాల్పులలో కత్తి వాడకం ఒడ్డుపట్టింది. ఎనిమిది మంది నిమ్మింది ఆ పడవలో ఉన్నారు. వారు తప్పించుకొని పారిపోయారు.

పడవలో మంటలు రేగినవి. మంటలార్పి చివరికి పడవ దగ్గరికి వెళ్ళి చూడగా అందులో దాదాపు 250 టన్నుల ఆయుధాలు మందుగుండు సామగ్రి ఉన్నట్టు తేలింది. ఇంత పెద్ద మొత్తం కమ్యూనిస్టు ఆయుధసామగ్రి దొంగ రవాణాలో పట్టుబడటం ఇదే మొదటి సారి

ఈ పట్టుబడిన పడవలో 7 62 మి. మీ మరబోటులు (రష్యన్ ఎస్.కె. ఎస్. రకం) 500 82 మి మీ. మోర్టార్లు 80, 40 మి. మీ. టాంక్ విధ్వంసక లాంచర్లు 40 8 పైదిలుకు. ఎనిమిది రిఫాయిల్లెస్ రైఫిళ్ళు పంపవిష్టళ్ళు. 2 వందల రైఫిళ్ళు, 500 తుపాకి కాన్టెట్లు, కొన్ని చేతిగ్రనేడులు, బాగాలు విప్పి వున్న కారీ మరబోటులూ ఉన్నవి.

100 పెట్రోల్ మోటార్ బూటాలు 910 రిఫాయిల్లెస్ రైఫిల్ బూటాలు, 2 వేం టాంక్ విధ్వంసక లాంచర్ బూటాలు, 2 లక్షల చిన్న తుపాకి గుండు ఇందులో ఉన్నవి.

"ఒక వియత్‌కాంగ్ దళానికి కావలసిన ఆయుధ, మందుగుండు సామగ్రి అంతా ఈ పడవలో ఉన్నది. బహుశా ఇది ఆదుకే వస్తూ ఉండి ఉంటుంది!" అని అస్సుదక్కడ ఉన్న పైనిక వర్గీలకు లోకరవ్వారు.

ఈ ఆయుధ మందుగుండు సామగ్రిలో హెచ్చుభాగం రష్యన్, చైనీస్ వరుకు ఉన్నది వరుకు ఎత్తిన బిల్లులు, బంగీలు కట్టిన బిల్లులు కూడా ఉన్నవి. ఇవి చైనీస్ కాపలో ప్రాపి ఉన్నవి. బూటాల పెట్టెల మీద చైనా ఫ్యాక్టరీ గుర్తులున్నవి. కాలా వాటి మీద 1966 ఫిబ్రవరి. మార్చి తేదీలుఉన్నవి. ఇదివరలో పట్టుబడిన పెద్ద శిత్తా ఆయుధ సామగ్రి 1965 ఫిబ్రవరిలో చిక్కింది. ఉత్తరవియత్నాం పడవలో 100 టన్నుల ఆయుధ సామగ్రి అప్పుడు పట్టుకొన్నారు. ఆ పడవమీద దొరికిన పత్రాలనుబట్టి అది ఉత్తర వియత్నాం నుంచి వచ్చినట్టు ఋజువయింది. దానిలో పైనాగు వార్తా పత్రికలు, ఉత్తర వియత్నాం పైనిక రిజర్వుబూ, పైనికులు కూడా పట్టుబడ్డారు.

ఈ సంవత్సరం మే 10న మరొకటి దాదాపు 60 టన్నుల ఆయుధసామగ్రి దొంగరవాణా పడవను వియత్నాం విమానదళం వారు కనిపెట్టి అరిచిన బాణాలతో పట్టుకొన్నారు.

ఉత్తర వియత్నాంలో భూమార్గాల మీద విమాన దాడులు జరుగుతున్నందున పడి మార్గాన కమ్యూనిస్టు గెరిల్లాలకు ఆయుధాలు చేరవేస్తున్నట్టి. అయితే దక్షిణ వియత్నాం, అమెరికన్ పైనికులు అసమర్థంగా ఉంటున్నందున ఈ జల మార్గం కూడా కమ్యూనిస్టులకు ప్రమాదకరముగానే ఉన్నది.

ధరల అదుపునకు ప్రభుత్వ సంసిద్ధత

ఆహారమంత్రి ప్రకటన

కోయంబత్తూరు జూన్ 27

ధరలను అదుపులో పెట్టుటకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తప్పకుండా తీసికొనుచుండని ఆహార మంత్రి శ్రీ మహమ్మద్ ఇమామ్ చెప్పారు.

దక్షిణభారత మిల్లు యజమానుల సమావేశంలో ప్రసంగిస్తూ, రూపాయి మారకం విలువ తగ్గింపుచర్య ఉపసంహరించ వీలులేదని, దేశఆర్థిక వ్యవస్థను రక్షించుటకు ప్రభుత్వం చర్యను తీసికొన్నదనీ ఆహారమంత్రి చెప్పారు.

విదేశాలనుండి దిగుమతైన వస్తువులతో తయారైన వస్తువులధరలు పెరిగినా దేశం ఆహారధాన్యాలు ఎరువులు పెట్రోలు వంటివైనా పెరగకుండా చూడాలని తాము భావిస్తున్నట్లుచెప్పారు అవసరమైన చోటి ధరల పట్టీలు ఇస్తామన్నారు.

—

సంస్కృతనాటకానికి యు పి ప్రభుత్వ బహుమతి

హైదరాబాదు, జూన్ 2

డాక్టరు బి.ఆర్. శాస్త్రి రీడరు, సంస్కృత విభాగము ఉస్మానియా విశ్వవిద్యాలయము రచించిన "విశ్రాంత భారతము" అను సంస్కృత నాటకమునకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 1965-1966 బహుమతి ప్రదానం చేసింది.

గాంధీజయంతి చంద్రగుప్తుడు భారత దేశము మంది గ్రీకులను పారద్రోయిన మగధసామ్రాజ్యమును స్థాపించుట. విశ్రాంత భారతము కథావస్తువు.

అంతర్జాతీయ సంస్థలలో చైనాకు స్థానము

నిరాయుధీకరణ సంప్రదింపులు సఫలమగుటకు అవసరమని కెనడా ప్రధాని సూచన

టొరాంటో, జూన్ 27

నిరాయుధీకరణ సమావేశాలలో కనీసం కొంత విజయాన్ని సాధించాలన్నా చైనా సంప్రదింపులలో పాల్గొనుట అవసరమని కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ అన్నారు.

అంతర్జాతీయ సమస్యలకు దూరంగా తనను ఉంచినందుకు తాలూ, అదివరకు తన వైఖరి కలిగిస్తూనే ఉంటుందని వీరన్నారు

అణ్వాయుధ నిషేధంపై అరిగిన ఒక అంతర్జాతీయ సమావేశంలో ప్రసంగిస్తూ కెనడా ప్రధాని చైనా ఉనికి తప్పనిసరి అని పియర్సన్ చెప్పారు.

అంతర్జాతీయ సంస్థలలో చైనాకు స్థానం లభిస్తే అది తన బాధ్యతను గుర్తెరుగుతుందని అన్నారు

ఎత్తివేయ ప్రయత్నాలకు లోబడి అణ్వాయుధాలను స్థాపించాలని చైనా ప్రకటించటం శాంతి కోరేవారికి ఆందోళనను కలుగచేస్తుందని పియర్సన్ చెప్పారు.

అణ్వాయుధాలున్న రష్యా అమెరికాలు, తమ దాదిమంది రక్షణను కొనసాగించుటకు చేసే ప్రయత్నాలను విరమిస్తే నిరాయుధీకరణ ప్రతిపాదనలు కొంత మేరకు ఫలవంతమవుతాయని అన్నారు

ఒరిస్సాలో మాజీ కాంగ్రెసువాదుల చర్యలు

అందోళన వ్యక్తపరచుతూ రాష్ట్ర కాంగ్రెసు తీర్మానం

భువనేశ్వర్, జూన్ 27

మాజీ ఒరిస్సా మంత్రి ఒరిస్సా అసెంబ్లీ కాంగ్రెసులన్న పోటీ కాంగ్రెసు సభ్యులు అయిన శ్రీ పవిత్రమోహన్ ప్రధాన్‌ను మరి ఆ గురను రాష్ట్రకాంగ్రెసు తొలగించింది.

రాష్ట్ర కాంగ్రెసు ఆమోదించిన తీర్మానం ప్రకారం కాంగ్రెసు వ్యతిరేక శక్తులు అన కాంగ్రెసుతో విరోధాలు మొదలు అందోళనను వ్యక్తపరిచింది.

కాంగ్రెసును అవహేళనచేయుటకు శ్రీ మోహన్ ప్రధాన్ తో చేతులు కలుపుతున్నందుకు విరుద్ధ శిక్షాచర్యలతోపాటు ఎ.ఐ.సి.సి కాంగ్రెసు సిఫారసు చేసింది.

ఈమధ్యనే కాంగ్రెసు విడిచిన కొందరు కాంగ్రెసువేరు ఒకపార్టీని స్థాపించారు.

ఉస్మానియా బి.యస్సి పరీక్ష ఫలితాలు

మే,జూన్-మే 1966 లో జరిగిన బి.యస్సి పరీక్షలో కృతార్థులయిన విద్యార్థుల వరుసనెంబర్లు:-

పార్టు-1

ద్వితీయ శ్రేణి

ఆర్డర్ ఆఫ్ మెరిటులో 229 97 89 776 1427 1755 2682.

[illegible]

597 1071 72 1883 1425 26 1754 57 95 1950 52 2175 2458 2909 88 89.

పార్టు-2

ప్రథమ శ్రేణి

ఆర్డర్ ఆఫ్ మెరిటులో

2026 బి శ్రీరామ్

901 మహ్మద్ హాబిబుల్ హుస్సేన్

1235 2581 2008 1806 2888 287 622 655 1614 2847 849 645 1858.

తృతీయ శ్రేణి

90 93 95 98 110 28 28 35 36 48 55 67 81 86 88 92 267 76 79 80 84 86 812 21 32 36 42 56 66 85 401 89 93 507 603 7 9 21 33 39 54 58 59 60 710 12 14 24 94 898 41 46 48 904 16 27 78 78 79 80 99 1015 89 97 99 1101 9 33 94 98 1226 30 38 43 46 47 80 82 88 86 87 95 98 1309 12 14 1515 65 66 69 84 88 1602 18 19 35 44 53 57 60 81 1771 72 77 79 87 97 1809 28 1982 84 85 88 2006 9 36 95 2109 57 2216 34 45 2332 56 67 61 62 76 79 2404 27 39 47 75 2557 60 68 82 84 94 2616 32 36 47 2790 2802 4 8 58 72 73 76 87 89 94 2925 64 68 74.

తృతీయ శ్రేణి

33 36 37 96 97 101 3 6 15 19 27 34 41 42 47 51 58 66 82 85 90 91 271 77 85 99 300 3 5 20 22 27 39 43 87 94 98 468 67 69 71 79 506 25 630 56 78 92 819 20 21 23 24 26 37 44 47 50 62 69 70 71 73 74 76 78 83 86 94 95 902 5 7 10 12 14 19 21 22 25 26 28 31 32 34 35 40 41 42 44 45 47 49 52 56 57 58 59 62 63 65 66 68 69 71 74 77 82 89 92 93 1000 2 3 7 10 14 19 33 37 38 90 92 98 1103 5 10 15 21 35 40 41 43 54 89 91 92 1202 20 28 40 45 1334 40 57 72 98 1405 51 1500 14 54 60 75 85 1687 1778 74 1832 39 52 78 1918 73 75 83 2004 22 90 2159 61 63 66 88 95 2228 33 40 47 70 72 2343 58 80 2417 38 90 91 2561 91 2622 24 34 2800 5 12 13 14 18 19 2956.

బి. యస్సి (స్పెషల్)

ఆర్డరు ఆఫ్ మెరిటులో ప్రథమశ్రేణి

2 యమ్. లియోనయంత్‌కుమార్

4 అలాలి నీలాంబరి

56 59 13 20 17 10 5 16

ద్వితీయ శ్రేణి

1 3 6 7 9 11 12 14 15 18 19 21 24 25 28 32 33 41 42 44 51 52 3 55 60 61 62

పాసు క్లాసు

26 27 29 30 33 35 43 47 49.

[illegible] 889 2602 [illegible] 2615 2662 [illegible] 2734 వరకు వున్న నెంబర్ల గలవారు తర్వాత ప్రకటిస్తాం.

2 అభ్యర్థులు తమ మార్కుల మెమోరాండమును 7 జులై 66 తరువాత తమ కాలేజీ ప్రిన్సిపాల్ వద్ద పొందవచ్చును.

డి. యమ్ ఆర్.

2 3 4 5 6.

బి. ఇ [సివిల్] 4/5

పాస్ క్లాస్

1924 30 37 38 39 43 44 46 47 48 50 56 64 91 94 96 2005 12 14 15 1 [illegible] 23 24 26 30 35 36.

[illegible] పరీక్ష పూర్తి చేశారు

1971 2 4 [illegible] 9 2043 44 45 46 47 48 51 52 53 54 55 56 58

బి.ఇ.-ఎలక్ట్రికల్ - 4/5

పాసు క్లాసు

2072 78 74 79 88 84 85 86 92 95 2100 4 18 27 35 36 47 54 59 60 64 66 69 70 75 77 81 82 84 85 86 87 88 89 90 98 96 2208 6 7 12 18 15.

[illegible] పరీక్ష పూర్తి చేశారు

2222 23 25 26 28 29 30 31 32 33 35 36.

బి. ఇ (మెకానికల్) 4/5

పాస్ క్లాస్

2450 54 56 58 59 61 64.

[illegible] పరీక్ష పూర్తి చేశారు.

2471 74 75

సూచన:— అభ్యర్థులు తమ మార్కుల మెమోరాండమును 5 జులై 66 తరువాత కాలేజీ ప్రిన్సిపాల్ వద్ద పొందవచ్చును.

ప్రధానిని సంపూర్ణంగా బలపర్చాలని ముఖ్యమంత్రి ప్రకటన

విశాఖపట్నం, జూన్ 27

భారతదేశం ప్రస్తుతంఉన్న సంక్లిష్ట పరిస్థితుల నుండి విముక్తి కొరకు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రజలు సంపూర్ణంగా అండపడవలసిన అవసరముందని నిన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర మీడియా ప్రత్యేక సూచనగా నిర్మించబడిన కాలువ మూసివేత ఉత్సవ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు ఈ సందర్భంలో అయన మాట్లాడుతూ ఆత్యంత ప్రధాన సమస్యలను కూడా శ్రీమతి గాంధి సమర్థవంతంగా పరిష్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు.

భారత పార్లమెంటు సభ్యుల పర్యటన

లండన్ జూన్ 27

బ్రిటన్ ప్రభుత్వ ప్రతినిధులుగా భారత పార్లమెంటు సభ్యులనలుగురు ఈనెల 16వ తేదీనుండి పర్యటిస్తారు. వీరు బ్రిటన్‌లో వారుగు రాష్ట్రాలు పర్యటించి బ్రిటనులో రాజకీయ పక్షాలకి సంబంధించిన అంశాలన్నింటికి పరిశీలిస్తారు వీరి పేర్లు- రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎ. ఆర్. పాటిల్, మహారాష్ట్ర, లోకసభ సభ్యులు శ్రీ ఆర్. ఆర్ మొరార్కా, ఎస్.కె. బాసు పి ఆర్. కరుణిరుమన్.

వీరు ఈనెల 17న లేబర్, కన్సర్వేటివ్ పార్టీల ప్రధాన కార్యాలయాలను చూచారు. ఆ తరువాత బ్రిటనులో స్థిరపడిన విదేశీయుల సమస్యలను బ్రిటన్ మంత్రి శ్రీ మాల్కమ్ ఫ్రాసర్‌తో చర్చించినారు.

అమెరికన్ శాంతి దళానికి ఈయేడు 2000 మంది కార్యకర్తలు

న్యూయార్కు జూన్ 27

ఈ సంవత్సరంలో అమెరికన్ శాంతిదళ కార్యకర్తల సంఖ్య 2000 దాటి పెరుగనున్నది. ఈసంవత్సరం లో ప్రపంచం మరియేడు కొత్త ప్రాంతాలకు ఈ కార్యకర్తలను పంపుతుంది అని శ్రీ వాన్ చెప్పారు. ఇండియాకు మరికొందరిని పంపుతామని, 50మంది విద్యార్థులు అమెరికా ఇండియాకు అవసరమని ఆయన తెలిపారు

అంతర్జాతీయ సంస్థ అలోచైనాకు స్థానము

నిరాయుధీకరణ సంప్రదింపులు సఫలమగుటకు అవసరమని కెనడా ప్రధాని సూచన

టొరాంటో, జూన్ 27

నిరాయుధీకరణ సమావేశాలలో కనీసం కొంత విజయాన్ని సాధించాలన్నా చైనా సంప్రదింపులలో పాల్గొనుట అవసరమని కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ అన్నారు.

అంతర్జాతీయ సమస్యలకు దూరంగా తనను ఉంచినందుకు తాలూ, అదివరకు తన వైఖరి కలిగిస్తూనే ఉంటుందని వీరన్నారు

అణ్వాయుధ నిషేధంపై అరిగిన ఒక అంతర్జాతీయ సమావేశంలో ప్రసంగిస్తూ కెనడా ప్రధాని చైనా ఉనికి తప్పనిసరి అని పియర్సన్ చెప్పారు.

అంతర్జాతీయ సంస్థలలో చైనాకు స్థానం లభిస్తే అది తన బాధ్యతను గుర్తెరుగుతుందని అన్నారు

ఎత్తివేయ ప్రయత్నాలకు లోబడి అణ్వాయుధాలను స్థాపించాలని చైనా ప్రకటించటం శాంతి కోరేవారికి ఆందోళనను కలుగచేస్తుందని పియర్సన్ చెప్పారు.

అణ్వాయుధాలున్న రష్యా అమెరికాలు, తమ దాదిమంది రక్షణను కొనసాగించుటకు చేసే ప్రయత్నాలను విరమిస్తే నిరాయుధీకరణ ప్రతిపాదనలు కొంత మేరకు ఫలవంతమవుతాయని అన్నారు



హైదరాబాదు

బుధవారం, జూన్ 28

(405.4 మీ. 740 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందే మాతరము తర్వాత కార్యక్రమ వివరణ, 6-10 భక్తి రంజని, 6-40 అంజనా, 6-45 మా తెలుగు వలె, 6-50 వాద్యగోష్ఠి, 7-15 తె. రేమురాయ్, 7-45 తె. ఎం. జేగ్: తుమ్రీ, 8-00 [illegible] 8-10 హిందీ పాటలు చిత్రాలలో భోజ్: పరోడ్, 9-00 జానపదగీతాలు, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 గార్హస్థుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము, 1-30 అంజనా, 1-40 చిత్రగీతాలు, 1-50 తె. [illegible], 2-00 [illegible] సూతన, సుగం సంగీత్, [illegible], 2-30 కన్నడ పాటలు, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రసారములు, 5-35 లలిత సంగీతం, 5-50 వద్య పఠనము, 6.00 అంజనా, [illegible] ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్త్రశాంతం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె. వా., 7-15 తీక, 7-25 ముఖ్యాంశములు, విరామ సంగీతం, 7-30 శాస్త్రదర్శన, 7.35 చిత్రసీమ, 7-45 శాంతక్రమము మన కర్తవ్యము ప్రసంగము వి. శ్రీరామమూర్తి, 8-00 వాతావరణ (మ) రామనుండి రిలే), 8-30 ప్రాంతీయ సంగీత్, 8-55 వస్త్రశాంతము, 9-00 అంజనా, 9.15 తె. వా., 9-30 ఢిల్లీ నుండి రిలే 9.50 [illegible], 10-00 నవరస్ తర్వాత కార్యక్రమము, 10-30 అంజనా, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-వి

ఉ॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి

8-00 హైదరాబాద్ ఎ వలె, 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 [illegible] సంగీతం, 2-20 హైదరాబాదు ఎ వలె, 2-30 ప్రసార సమాప్తి

సా॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-00 [illegible], 7-10 [illegible] ఎ వలె, 9-15 భోజన, 9-30 హైదరాబాదు ఎ వలె, 9-55 తె. రేమురాయ్, 10-[illegible] హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ 840 కిలోహెర్జ్

ఉ॥ 6-00 వందేమాతరం తుభోదయం, ప్రసార విశేషాలు, 6-10 భక్తిరంజని, 6-30 అంజనా, 6-45 మా తెలుగు తల్లి, 6-50 వాద్యగోష్ఠి, 7-00 తె. వా., 7.15 హైదరాబాద్ వలె, 7-45 హిందీ పాట, 8-00 అంజనా 8.15 హిందీ వా., 8-30 హైదరాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 గార్హస్థుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము, 1-30 అంజనా, 1.40 హిందీ వా., 1-50 తె. వా., 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-30 స్థానిక ప్రసారములు, 6-35 లలిత సంగీతం వద్యపఠనం, 6-50 అంజనా 6-55 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్త్రశాంతము, 6-30 పటం సీమలు, 7.00 తె. వా., 7-15 తీక, 7-25 ముఖ్య ప్రసారములు, విరామ సంగీతము, 7.30 చలనచిత్ర కల్పవృక్ష ప్రసారంతము విశ్వవాణి సత్యవాచాయణగారితో పరిచయము పరిచయకర్త: ఆరంభ జానకిరామ్ 8.00 వాతావరణ, 8.30 చిత్రతరంగిణి, 8-55 వస్త్రశాంతం, 9-00 అంజనా, 9-15 భోజన, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 అన్నుళ పర్షిణి, 10-30 అంజనా, 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

ఇతరుల ఒత్తిడులకు లొంగడమే కాంగ్రెసు విధానము

జన సంఘ అధ్యక్షులు బాల్‌రాజు మధోక్ పిలుపు

పఠాన్, జూన్ 27

మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానం అందర్ని కలుపుకు చేస్తున్నదని ఒక్కర్ని గూడా మిత్రులుగా మిగులకుండా లేదని జన సంఘ అధ్యక్షులు బాల్‌రాజ్ మధోక్ గత రాత్రి ఇక్కడ బహిరంగ సభలో తెలిపారు. ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన సాయుధ ఘర్షణలో ఈ విషయం తెల్లడయిందన్నారు.

భారతదేశం ఫార్మోసాఫిలిప్పైన్స్ కాంబోడియాతోను ఇజ్రాయిల్ అఫ్‌గనిస్తాన్‌తోను స్నేహాన్ని పెంపొందించు కోవాలన్నారు. శ్రీ మధోక్ మన రూపాయి విలువను తగ్గించి శ్రీమతి ఇందిరాగాంధి ప్రపంచము దృష్టిలో నే భారతదేశం విలువను తగ్గించివేసిందని ఇప్పుడు భారత ప్రధాని బ్యాంకాక్ రిపబ్లికు వెళ్ళుటకు మన దేశపు విలువను ఇంకా తగ్గించుకోనున్నదని ప్రెసిడెంట్ జియా పాకిస్తాన్ ఇండియాలన్నింటితో మిత్రత్వాన్ని నెరపగలమని పలికినప్పుడు ఇజ్రాయిల్ బ్యాంకాక్ రిపబ్లికును మనం ఒకే దృష్టితో చూడుచున్నారని ప్రశ్నించారు. ఇండియా పాకిస్తాన్ సాయుధ ఘర్షణలలో ప్రెసిడెంట్ జియా ఆధారపడ్డారని వారిగా వ్యవహరించారన్నారు.

కాంగ్రెసుకు స్వీయ విధానాలేవీ లేవని అటుపెట్టుకొనివారి వర్గాలు ఒత్తిడికి లొంగిపోవడమో లేక సమ్మిశ్రమైన స్థుల నాయకత్వంలో సమీకృతమైన లొంగడమో జరుగుతున్నదన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు కేంద్రసహాయం

లభించగలదని ప్రాంతీయ సంఘ అధ్యక్షుని ఆశాభావం

వరంగల్, జూన్ 27

రూ. 40 కోట్ల పోచంపాడు రిజర్వాయర్ ప్రాజెక్టుకు కేంద్రం నుండి అవసరమైన ఆర్థిక సహాయం లభించగలదన్న ఆశాభావాన్ని తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి వ్యక్తం చేశారు. వీరి నాయకత్వములో తెలంగాణా ఎం. పి. లు, ఎం. ఎల్. ఏ ప్రతినిధి వర్గము మొన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని ఇక్కడ కలసి పోచంపాడు ప్రాజెక్టు సత్వర నిర్మాణావశ్యకతను వివరించింది.

ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయడానికి కృషి జరుగుతుందని ఇట్టి ప్రాజెక్టులకు ప్రాధాన్యాన్ని ఇస్తామని ప్రధాని ఈ ప్రతినిధివర్గానికి తెలిపారు. ప్రాంతీయ సంఘము ప్రధానికి ఈ ప్రాజెక్టును గూర్చి మెమోరాండం సమర్పించింది.

నాల్గో ప్రణాళికలో పశుగ్రాసం అభివృద్ధికి రు. 69 లక్షలు

న్యూఢిల్లీ, జూన్ 27

నాల్గో ప్రణాళిక అంతర్గతంగా దేశంలో పశుగ్రాసం అభివృద్ధి కార్యక్రమాలను అమలు పర్చడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆర్థిక సహాయం చేయనున్నదని తెలుస్తున్నది.

1956-57 లో ప్రవేశ పెట్టబడిన ఈ కార్యక్రమం కింద 18 రాష్ట్రాలు పశుగ్రాసం అభివృద్ధికి గాను ప్రత్యేక నిధులను వినియోగించి ప్రత్యేకముగా ఈనటకు భూములను కూడా కేటాయించినవి.

ప్రస్తుతం నాల్గో ప్రణాళికలో ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వము రూ. 69 లక్షలు కేటాయించింది.

అంచనాల ప్రకారం దేశములో ఆహారధాన్యాల కొరతకంటె కూడా పశుగ్రాసపు కొరత అతిక్రమంగా ఉంది.

గో సంవర్ధన మండలివారు 1956 లెక్కల ఆధారంగా చేసిన అంచనాల ప్రకారం 2 58 కోట్ల టన్నుల పశుగ్రాసం కొరత వుందని తెలుస్తున్నది. 8.90 కోట్ల టన్నుల పశుగ్రాసం అవసరమున్నచోట కేవలం 1.32 కోట్ల టన్నుల మాత్రమే అందుబాటులో వుంది.

ఈ కొరతను తీర్చి పశు ఆహారము అధికోత్పత్తికి గాను కేంద్రం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది.

కాందిశీకుల సహాయ కార్యక్రమానికి బ్రిటన్ తోడ్పాటు

సమితి హైకమీషనర్ ప్రకటన

లండన్, జూన్ 27

"కాందిశీకుల పునరావాస కార్యక్రమానికి బ్రిటన్ పౌ 1 20 000 బ్రిటిష్ పౌండ్ల విరాళంగా ఇవ్వడం ప్రశంసనీయం" అని ప్రిన్స్ సద్రుద్దీన్ అగా ఖాన్ ప్రశంసించారు. బ్యాంకాక్ సమితి కార్యాలయపు కాందిశీకుల పునరావాస కార్యక్రమాలకు అరికింపజేసే హైకమీషనర్ ప్రిన్సు సద్రుద్దీన్ అగా ఖాన్.

లండన్‌లో రెండు రోజులుండి తిరిగి వాషింగ్టన్ వెళుతూ విమానాశ్రయం వద్ద హైకమీషనర్ ఇట్లా తెలిపారు: "ఐరోపాలో కాందిశీకుల సమస్య కొంతవరకు పరిష్కారమైనప్పటికీ, ఆసియా దేశాలకు పారిపోయిన కాందిశీకులకు పునరావాసమేర్పాటు చేయడము ఇప్పుడు చేయవలసివస్తుంది.

"అగోలా, మొజాంబిక్, పోర్చుగీస్, గినియా ప్రస్తుతం పెద్ద సవాలుగా ఉన్నవి"

టికెట్ కాందిశీకులలో 4400 మందికి ఇండియాలోనూ, 700 మందికి నేపాల్‌లోనూ పునరావాసమేర్పాటు చేసే కృషి జరుగుతుంది. ఆయా ప్రభుత్వాలు టికెట్ కాందిశీకులకు భూములు మంజూరు చేసినవి కొంటున్నాయని ప్రిన్సు సద్రుద్దీన్ తెలిపారు.

లండన్‌లో ఉండగా వారు ప్రపంచ కాందిశీక సమస్య గురించి ప్రభుత్వాధికారులతో చర్చించారు. జింగపోరా రాజకవనంలో రాణినందర్శించారు. కాందిశీకుల యోగక్షేమాలను విశేషించి అఫ్ఘాన్‌లోని కాందిశీకుల యోగక్షేమాలను రాణి శ్రద్ధగా హైకమీషనర్‌ను అడిగి తెలుసుకున్నారు.

భారతప్రధాని విదేశీ పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ జూన్ 27

భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వచ్చే నెలలో కైరో, బెల్‌గ్రేడ్, సోవియట్ యూనియన్‌లను సందర్శించనున్నారు.

ఈ పర్యటనా కార్యక్రమం ఇప్పుడు స్థిరపరుచబడింది.

భారతప్రధాని, కైరోలో రెండు రోజులు, బెల్‌గ్రేడ్‌లో రెండురోజులూ ఉంటారు జూలై 12న మాస్కో చేరుతారు. 16వ తేదీవరకూ అచ్చటే ఉంటారు.

గయానానుండి పదివేల టన్నుల బియ్యం

జార్జిటౌన్ (గయానా), జూన్ 27

భారతదేశము గోధుమలు, యంత్రాలు ఇస్తే, చౌకి అమలుగా పదివేల టన్నుల బియ్యము ఇచ్చుటకు గయానా బియ్యము మార్కెటింగు బోర్డు అంగీకరించింది. ఈ మేరకు ఒప్పందముకూడా జరిగింది.

విల్సన్-జాన్సన్ సమాలోచనలు

వచ్చేనెలలో వాషింగ్టన్‌లో

లండన్, జూన్ 27

బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ విల్సన్ వచ్చేనెలలో వాషింగ్టన్‌లో అధ్యక్షుడు జాన్సన్‌ను కలుసుకుంటారు, ప్రపంచ సమస్యలను గురించి ఒకరి అభిప్రాయాలను మరొకరు ఈ సమావేశంలో తెలుసుకుంటారు.

శ్రీ విల్సన్ కిందటి డిసెంబరులో అధ్యక్షుడు జాన్సన్‌ను వాషింగ్టన్‌లో కలుసుకున్నారు. ఆ సమావేశం వలెనే జూలైలో జరిగే సమావేశంలో కూడా "వాట్" గురించి ఫోన్సు చేసిన నిర్ణయం వల్ల పరిణామాలను తటస్థయ వాయకులూ చర్చించే అవకాశమున్నది. అణ్వస్త్రవ్యాప్తి నిరోధించే ఉపాయం గురించి కూడా వీరిద్దరూ చర్చించే అవకాశముకలదు. వియత్నాం సమస్యకు తుమంతనాలలో అధిక ప్రాముఖ్యమిస్తూ రోడీషియా పరిస్థితి అధ్యక్షుడు జాన్సన్‌కు శ్రీ విల్సన్ వివరించుకొని, తమ నిర్ణయిచిన అన్ని సూచనలకు విరుద్ధంగా బ్రిటన్ వ్యవహరించలేదని హామీ ఇస్తారు.

లండన్‌లో పరంజ్యోతి బృందం పాటకచేరి

లండన్, జూన్ 27

లండన్‌లో పరంజ్యోతి బృందం పాటకచేరి చెప్పుకునేస్థాయిలో జరిగినది. ఈ బృందం దర్శకుడు శ్రీ విక్టర్ పరంజ్యోతి. చెప్పిన ప్రతిచోట తమ బృందానికి మిత్రులు ఏర్పడడం చాలా సంతోషం కలిగిస్తున్నదని వారు తెలిపారు. ఈ బృందం ఇంతవరకూ మధ్యప్రాచ్యం, ఐరోపాలో పర్యటించి పాటకచేరీలు నిర్వహించి, శ్రోతల ప్రశంసలందుకున్నది.

బ్రిటన్‌లో జూన్ 14న ఓటులోలో యీ బృందం మొదటి పాటకచేరి జరిగినది. జూలై మొదటితేదీ, రెండవ తేదీలలో లండన్‌లో వీరి ఆఖరి పాటకచేరీలు జరుగునని వీటిలో రెండవ పాటకచేరి విగ్‌మోర్ హాలులో భారత హైకమీషనర్ శ్రీ జాజ్ రాజ్ మెహతా ప్రారంభం జరుగుతుంది. వచ్చే డబ్బును "అల్ సాంగ్"కు విరాళంగా ఇస్తారు.

బియ్యం వడ్లు పట్టుబడి

వరంగల్, జూన్ 27

81 క్వింటాళ్ల బియ్యాన్ని మరో 818 క్వింటాళ్ల వడ్లను గోదావరి పడి మీదుగా అక్రమంగా రవాణాకు ఒకరు ప్రయత్నించగా పోలీసు ప్రత్యేకశాఖ వారు స్వాధీనపరచుకున్నారు. వరంగల్లులో ఒక బియ్యంమిల్లు యజమాని 728 క్వింటాళ్ల బియ్యాన్ని ఎక్కువ ధరకు ఒకరికి అమ్ముతుండగా పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

హన్మకొండ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత తరగతులు

హైదరాబాదు జూన్ 27

హన్మకొండ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల 1966 జూన్ నుండి ఉన్నత పాఠశాలగా మార్చబడింది. ఈ పాఠశాలలో ఎ. మిదవతరగతి తెరువబడినది. అయిదవ తరగతి నుండి ఎనిమిదవతరగతి వరకు విద్యార్థులకు ప్రవేశావకాశము గలదు. పోషకులు తమతమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్చవలసిందని పాఠశాల అధికారులు తెలుపుతున్నారు.

22వ మహత్తర వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: వి. పుల్లయ్య

సంగీతం: ఘంటసాల

తా॥ యస్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన్‌బాబు.

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

ప్రభాత్ - విజయవాడ

వెంకటలక్ష్మి - ఖమ్మం

పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి

అమరావతి చిత్రాలవారి

పాదుకా పట్టాభిషేకము

తా॥ కాంతారావు, కాంతయ్య, హరనాథ్, దూళిపాళ, రమణారెడ్డి, కృష్ణకుమారి, సూర్యకాంతం వగైరా.

సంగీతం ఘంటసాల

కమల్ - హైదరాబాద్

రాజేశ్వర్ - విశాఖపట్నం

ఆటలు 6-00, 9-30

మరియు సుందర్ - ఖమ్మం

నేడే చూడండి!

శ్రవణపేయమైన సంగీతమయ చిత్రం.

శ్రీ. వి. ప్రొడక్షన్స్:

దోబదన్

(ఈస్ట్‌మన్ కలర్)



తా॥ శోభన్‌బాబు, మనోజ్‌కుమార్, నిమ్మి ప్రాణ్, శాన్తి, మన్‌మోహన్ కృష్ణ, ధుమల్, మోహన్ శోటి.

దర్శకత్వం: రాజ్ ఖోస్లా

సంగీతం: రవి

పాటలు: షకీల్

లిబర్టీ - హైదరాబాద్

ప్రకాష్ - హైదరాబాద్

ప్యారడైజ్ - విశాఖపట్నం

ఆటలు: 8-30, 6-30, 9-30

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

నేడే చూడండి

సువర్ణా ఫిల్మ్స్ వారి:

ఆటబొమ్మలు

ఎన్. వి. రంగారావు, కాంతారావు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, రమణారెడ్డి, నత్యనారాయణ.

రీగల్ టాకీస్

కోఠి, హైదరాబాద్

ఆటలు: 6-30, 9-30

—ఎస్. ఎస్. ఎ. పి రిలీజ్

నేటి రాత్రి

పి. వి. వి. ఎస్. ఎమ్. ప్రొడక్షన్స్:

భట్టి విక్రమార్క

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, ఎస్. వి. రంగారావు, రేలంగి.

రాహత్ మహల్

ముషీరాబాద్

2 ఆటలు: 6-00, 9-30

పి. వి. వి. ఎస్. ఎమ్. పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి

నవరాత్రి

ఏవీయమ్ బ్యానరు ఆణిముత్యం

అనంత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

ప్రసన్నయుగ

అప్పుడు చూడండి!

రెండు నిండు గుండెల అనుబంధానికి అందమైన నిర్వచనం!

దీపక్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-30

ఆలు: కార్ - విశాఖపట్నం

ఆటలు: 2-00, 6-00, 9-30

శ్రీనివాస్ [illegible]

బి-టెక్స్

తాతలు, మరదలు, మనుమలకు బి-టెక్స్

శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకు యొక్క సువాసనను పొందాలంటే

హై కోర్టు

...వర్జీనియా సువాసనను నిలవడానికి పోయిల్‌తో కప్పబడింది.

వర్జీనియా రుచిని పొందండి

కాల్చండి

హై కోర్టు

22 పైసలకు 10 / పటిర్ మల్టాన్ తయారి

నేడు, రేపు, గురువారం
ప్రతిరోజు మా॥ 11.30 కు
ప్రత్యేక ఆట:
కమల్ - హైదరాబాద్
దేశద్రోహులు
తా॥ ఎన్. టి. రామారావు, జగ్గయ్య, కాంతారావు, రేలంగి, జానకి.

4వ సంయుక్త వారం
సంతృప్తికరమైన వినోదాన్నిచ్చే చిత్ర శతాబ్దంలో ఒక పర్యాయమే వచ్చును.
చారుచిత్రా సమర్పించు:
మమత
(ఈస్టమన్ కలర్)

Mamta
తా॥ అశోక్‌కుమార్, ధర్మేంద్ర, నందా, జాన్‌సేన్, శాలీపాడ
కళాపరిత.
దర్శకత్వం: అనిల్‌సేన్ సంగీతం: రోషన్
జమ్‌ఖండ్ - హైదరాబాద్
ఆటలు 2.30, 6.00, 9.30
మినర్వా - సికింద్రాబాద్
ఆటలు: 3.15, 6.15, 9.30
ఆటల సమయాలలో ఉన్నత రెండు తరగతులకు అడ్వాన్సు బుకింగ్
మరియు లిబర్టీ అలంకార్ వాంకెడ్ లాతూర్
-అశోక్ పిక్చర్స్ అండ్ కం. రిలీజ్

అతివాద కమ్యూనిస్టుల ఆధ్వర్యాన 2 లక్షల మంది ప్రదర్శన

కలకత్తా జూన్ 27

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, ప్రజా సామాన్య వ్యతిరేక విధానాలకు నిరసనగా అతివాద కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన ప్రదర్శనలలో రెండు లక్షల మంది ప్రజలు పాల్గొన్నారు. సైదాపేటలో జరిగిన ఈ ప్రదర్శనలో పెద్దయెత్తున మహిళలు కూడా పాల్గొన్నారు.

ప్రదర్శనలకు వివిధ జిల్లాల నుండి ప్రజలు వచ్చారు. కుండపోతగా వర్షం కురుస్తున్నా, వీరు ప్రదర్శనం చేశారు. ప్రదర్శకులు రోడ్డుమీద ఉండటంచేత రాకపోకలకు అంతరాయం కలిగింది.

పోలీట్ బ్యూరో మెంబరు శ్రీ పి. రామమూర్తి నేటి రాజకీయపరిస్థితులు రామన్న ఎన్నికలపై ప్రదర్శనల అనంతరం జరిగిన పెద్దసభలో ప్రసంగించారు. ప్రభుత్వ విధానాలను విమర్శించి, ప్రభుత్వం వక్రమ మార్గంలో పయనిస్తోందని ప్రజలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సిద్దిపేటలో హిందీ ప్రేమీ మండలి కార్యవర్గ సమావేశము

సిద్దిపేట, జూన్ 27

హిందీ ప్రేమీ మండలి, సిద్దిపేట కార్యవర్గ సమావేశం మండలి ఉపాధ్యక్షులు శ్రీ వేముగంటి నరసింహాచార్యులు అధ్యక్షతనజరిగినది. మండలి కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరెడ్డి మండలి నిర్వహించిన కార్యక్రమాల నివేదిక విడమరిచారు. తెలంగాణా ప్రాంత హిందీ అధ్యక్షులు శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి ప్రత్యేకాహ్వానితులుగా సమావేశంలో పాల్గొని హిందీ భాషాభివృద్ధికి మండలి చేయవలసిన కార్యక్రమములనుగురించి ఉద్బోధించారు.

సాంస్కృతిక కార్యక్రమముల ద్వారా హిందీతోపాటు ప్రాంతీయ భాషను అభివృద్ధి పరచాలని, సిద్దిపేటలో హిందీ నవోదయ విద్యాలయమును స్థాపించుటకు కృషిచేయాలని సమావేశ లో తీర్మానించబడినది. వయోవృద్ధ కార్యదర్శి వి. శివచంద్రం వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

తాష్కెంట్ ప్రకటన అమలుపరచడానికి కృతనిశ్చయం

భారత పాకిస్తాన్ ప్రతినిధి వర్గాల ప్రకటన

జినీవా, జూన్ 27

(టాస్) ఇటీవల ఇక్కడ జరిగిన సదస్సు శాంతి సమితి సమావేశానికి వచ్చిన భారత-పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు ఒక సంయుక్త ప్రకటనను జారీ చేస్తూ తమ ఉభయ దేశాల ప్రభుత్వాధినేతలు సంతకాలుచేసిన తాష్కెంటు ప్రకటనకు తాము కట్టుబడివుంటామని జల వినియోగానికి దిగకుండా అన్ని వివాదాలను శాంతియుతముగా పరిష్కరించుకోదలచామన్న ప్రకటన నడతకి దోహదంచేస్తామని తెలియచేశాయి భారత దేశము పాకిస్తాన్‌ల మధ్య శాంతి నెలకొని సంబంధాలు మామూలుస్థితికి వస్తున్నందుకు రెండు దేశాల ప్రతినిధివర్గాలు సంతృప్తిని వెల్లడించాయి. తాష్కెంటు ప్రకటనలో వున్న అంశాలనన్నిటినీ క్రమంగా మనఃపూర్వకంగా అమలుపర్చవలసినదిగా ప్రకటనలోని పరిశీలనమరించి ఇరుముందుకూడా వ్యవహరించవలసినదిగా రెండు దేశాల ప్రతినిధివర్గాలు, తమతమ ప్రభుత్వాలను కోరాయి.

భారతదేశము పాకిస్తాన్‌ల ప్రతినిధి వర్గాలు "మా ఉభయ దేశాలమధ్య శాంతిని నెలకొల్పడంలో సోవియటు ప్రధాని, సోవియటు ప్రభుత్వము, సోవియటు ప్రజలు వహించిన నిర్మాణాత్మక పాత్రను గొప్పగా మెచ్చుకొంటున్నాము" అని ప్రకటించాయి.

ఈ ప్రకటన ఉభయ దేశాలలోని అందరు సహృదయులూ విజ్ఞప్తి చేస్తూ రెండు దేశాల మధ్య స్నేహ సహృద్భావ వాతావరణాన్ని సృష్టించాలి. సమానత్వం, న్యాయసూత్రాలపైన అన్ని వివాదాలను పరిష్కరించుకోవడానికి ప్రజాభిప్రాయాన్ని అనుకూలముగా రూపొందించాలి" అని కోరింది.

జులై 3న మహాంకాళి జాతర

హైదరాబాదు, జూన్ 27

సికింద్రాబాద్‌లో వార్షిక మహాంకాళి జాతర జులై 3వ తేదీన జరగనున్నదని శ్రీ ఉత్తేజ్ మహాంకాళి దేవాలయ కమిటీ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

మద్రాసు రేపు కార్మికుల సమ్మె విరమణ

మద్రాసు జూన్ 27

మద్రాసు రేపు కార్మికులు నిన్న సమ్మెను విరమించారు.

పోర్టుట్రస్టు, రేపు కార్మిక సంఘ సభ్యుల మధ్య సంప్రదింపులు జరిగిన ఫలితముగా సమ్మె విరమణ జరిగింది.

పోస్టల్ ఉద్యోగుల డిమాండ్స్ డే

హైదరాబాద్ జూన్ 27

పోస్టల్ శాఖ 4వ తరగతి ఉద్యోగులు 22.6.66 వాడు కోర్కెల దినం జరిపారు. ఆ రోజు ఉదయం ఈ ఉద్యోగులు ఊరేగింపుగా వెళ్ళి జనరల్ పోస్టు ఆఫీసు ముందు నినాదాలు చేశారు.

ఆ తరువాత సికింద్రాబాద్‌లో జరిగిన సభలో అఖిల భారత ఉద్యోగుల సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆదినారాయణ, శ్రీ యల్. చామోదర్‌రావు, శ్రీ ఆర్. యం. గండయ్య ప్రసంగించారు.

1967 సహకార డైరెక్టరీ

హైదరాబాదు, జూన్ 27

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘము లిమిటెడ్‌కు రాష్ట్ర సహకార సంఘాలకు, సహకార బాంకులకు సంఘము అధ్యక్షులు శ్రీ టి. చంద్రశేఖరం కార్యదర్శి శ్రీ గుర్వారెడ్డి ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు:

"1967 సహకార డైరెక్టరీ మరియు పూర్తి వివరించడానికి నిశ్చయించాము ఈ గ్రంథం డిసెంబరు 1966 చివరి వారానికి విడుదల అవుతుంది. రాష్ట్రానికి సంబంధించినంత వరకు ఈ గ్రంథం సహకార రంగము గురించి సర్వస్వ గ్రంథంగా రూపొందాలని మా ఆశయం. అందువల్ల ఈ రంగానికి సంబంధించిన సంస్థలు, వ్యక్తులు అవసరమైన సమాచారాన్ని సహకార సంఘ పబ్లిసిటీ ఆఫీసర్‌కు తెలుప వలసిందిగా కోరుచున్నది"

మావో వారసుడు

లిన్ పియావో

చైనాలో ఇటీవల ఎంతో మంది ప్రముఖులను పదవుల నుండి తొలగించడము జరిగింది. దీనంతటికీ తట్టుకుని జయపడటమే కాకుండా జాతీయ పియావో, మావోసేటుంగ్ వారసుడుగా కూడా పేరులోకి వచ్చారు. మార్షల్ లిన్ పియావో వయస్సు 58 సంవత్సరాలు 1959 సెప్టెంబరు నుండి ఈయన రక్షణ మంత్రిగా వున్నారు. చైనా కమ్యూనిస్టుపార్టీ పొలిటికల్ బ్యూరో శాశ్వత స్థాయీ సంఘములోని ఏడుగురు సభ్యులలో ఈయన ఒకడు.

తాము నిర్వహించే కార్యకలాపాలన్నిటిలోనూ మావో-సేటుంగ్ సిద్ధాంతాలను అనుసరించడమే కాకుండ ఆ సిద్ధాంతాలను అనుగామావ చేసుకొని వాటిని అమలుపరచేటప్పుడు కామ్రేడ్ లిన్ పియావో అదేశాలను పాటించి, అప్పుడే ఉత్తమమైన మార్క్సిస్టుగా పరిగణించబడగలరని "రెడ్ ప్లాన్" పత్రిక ఇటీవలి సంచికలో ప్రకటించింది.

శ్రీ మావో సిద్ధాంతాలను లిన్ పియావో సమగ్రంగా అనుసరిస్తాడని దీనినిబట్టి వ్యాఖ్యానించడం జరిగింది. అందుచేతనే గత రెండేళ్ళ నుండి చైనాలో పార్టీ ప్రజలు విముక్తి సైన్యం అధ్యక్షుడూ, లిన్ పియావో అధ్యక్షులూ అనగామావ చేసుకుంటు వస్తారని అనుకోవటం జరుగుతున్నది.

చైనాలో కొందరిపేర్లు ఎక్కువగా జయటకు వినిపించవు అటువంటి వారిలో లిన్ పియావో ఒకడు. అంత మాత్రంచేత వీరందరూ అప్రధానులనీ గుర్తెరిగినవారని తలంచకూడదనీ చెబుతారు.

అయితే లిన్ పియావో తన వ్యాధితో బాధపడుతున్నాడనీ అయనకు తీవ్రంగా ఆరోగ్యంగావుండదనీ చాలామంది తలంచారు. కానీ ఆయన కార్యకలాపాలను అట్టి చూస్తే ఆయన ఆరోగ్యంలో ఆశక్తుడయినవాడని చెప్పటానికి వీలుకాదు. లిన్ పియావో హోదా, అంతస్తు క్రమక్రమముగా పెరుగుతూవచ్చింది.

లిన్ పియావో తొలిసారి మావో సేటుంగును 1919 చివరిలో కలుసుకోడము జరిగింది లిన్స్ నివాసస్థానమైన హునాన్-లాంగ్‌పాన్ గ్రామానికి వచ్చినప్పుడు లిన్ పియావో అయన్ను కలుసుకున్నాడు. మావో తిమ్మలలో లిన్ పియావో ఒకడని చెప్పుకుటారు. ఆ తర్వాత యేనాన్‌లో మావోతో కలిసి ఈయన పనిచేశారు.

1925-26లో హాంకోవా సైనిక పరిషత్తులో ఈయన ఛియాంగ్ కై-షెక్, రష్యన్ జనరల్ గలెన్‌కింద పనిచేసి సైనిక వ్యూహాలు మొదలైన వాటిని కౌన్-లాయ్, లిన్‌ప్యూ-హాన్‌కింద పనిచేసి రాజకీయ చతురతలు మొదలైనవాటిని నేర్చుకున్నాడు. సేనా నాయకులకు ఎంతటి శక్తి సామర్థ్యాలు స్వంతానికి నివిలియన్ రాజకీయవేత్తలపై ఆధారపడి తప్పదని ఈ పరిస్థితులే అతనికి నిస్తున్న రోజులలోనే ఈయన గ్రహించాడు

హాంకోవా సైనిక పరిషత్తునుండి పట్టభద్రుడైనతరువాత ఈయన కమ్యూనిస్టు యూత్‌లీగ్‌లో సభ్యుడుగా చేరారు. 1926 ఆరంభములో హాంగ్‌కైలో జరిగిన విద్యార్థి సమావేశము ప్రతినిధిగా వెళ్ళిన సందర్భములోనే ఈయన కమ్యూనిస్టుల ప్రాభవములోకి వచ్చారు ఆ తర్వాత కొద్ది కాలానికి యూత్‌లీగులో సభ్యుడుగా చేరారు. అయితే 1927 చివరివరకు ఈయనకు పార్టీలో సభ్యత్వం లభ్యపడలేదు.

1926లో పట్టభద్రుడయినతర్వాత వర్గాలనిష్పక్షపాతంలో కువోమింగ్‌లో ఇంగ్‌ఘుక్‌లో ఈయనను నియమించారు పదొమ్మిదో యేట లిన్ పియావో ఒక బెటాలియన్‌కు నాయకత్వము వహించాడు. అయితే 1927 ఆగస్టులో ఈయన ఈపదవిని వదిలేసి వాన్ ఛంగ్‌లోని కమ్యూనిస్టు తిరుగుబాటుదారులతో చేరాడు.

లిన్ సైన్యాలు 1937 అక్టోబరులో హాంకోకి ఉత్తరముగావున్న పింగ్-హాసింగ్ కనుమవద్ద జపాన్ సైన్యాలను పట్టుకున్నాయి. వీరికి లభించిన తొలి ఘనవిజయమిదే.

లిన్ పియావో మార్క్సిస్టు సిద్ధాంతాలపయిన పుస్తకాలను, సైనిక గ్రంథాలను చదివాడు.

1965లో అరటిపండ్ల వ్యాపారం పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 27

1965లో ప్రపంచమందు అరటి పండ్ల వ్యాపారము బాగా పెరిగింది. 1934కన్నా ఈ వ్యాపారం 10 శాతం పెరిగింది. 1965లో యునైటెడ్ స్టేట్సు 1.8 మిలియన్ టన్నుల అరటి పండ్ల దిగుమతి చేసుకున్నది. ఐరోపా మార్కెట్ దేశాలు 1.8 మిలియన్ టన్నులను, బిటన్ 878 వేల టన్నులను దిగుమతి చేసుకున్నాయి. పశ్చిమ ఐరోపా దేశాలు మొత్తం 2.88 మిలియన్ టన్నుల దిగుమతి చేసుకున్నాయి. ఆసియాలో జపాన్ 880 వేల టన్నుల అరటి పండ్లను దిగుమతి చేసుకున్నది.

వరంగల్‌కు విచ్ఛేసిన శ్రీమతి ఇందిరాగాంధి ఈనెల 24వ తేదీన వెళ్ళినప్పుడు వేలాది ప్రజలు స్వాగతం చెప్పిన దృశ్యం.

ఆందోళన కొనసాగింపునకు ఉ.ప్రదేశ్ ఉద్యోగుల నిర్ణయం

జులై 7వ తేదీన ప్రదర్శనలు: 14న కాగడాల ప్రదర్శన

లక్నో, జూన్ 27

జులై 5వ తేదీనుండి తిరిగి ఆందోళన జరుపుటకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు నిశ్చయించారు.

గత మూడు మాసాలుగా సాగిస్తున్న ఆందోళనను విరమించుకోవలసిందిగా ముఖ్యమంత్రి చౌధురి చరణ్‌సింగ్ విజ్ఞప్తి చేసినప్పటికీ వారు నిరాకరించారు.

మూడు వందలమంది ప్రతినిధులు పాల్గొనిన సదస్సులో జులై 7వ తేదీన ప్రదర్శనలు జరుపాలనీ, 14వ తేదీన కాగడాలతో ఊరేగింపు జరుపాలని ఉద్యోగులు తీర్మానించారు.

చిన్న కథకు జ్ఞానపీఠం

మైసూరు జాతీయకు లభ్యం

బాంబే, జూన్ 27

విదేశీ విద్యార్థుల సృజనాత్మక రచనలకు ఇచ్చే హారిక్రిట్టు బార్షిక జ్ఞానపీఠం ఈ సంవత్సరము పొందిన వారిలో మైసూరు జాతీయకు చెందిన కావేరి బి. కెంగన్న ఒకరు గత సంవత్సరం ఈ జ్ఞానపీఠ ప్రదాన కార్యక్రమం ప్రారంభమైంది.

"ఒక అలోచన వృత్తాంతం" (ది స్టోరీఆఫ్ ఎన్ ఐడియా) అనే చిన్న కథకు ఈ సమ్మానితుడు ఈ జ్ఞానపీఠం లభించింది. అఫ్ఘనిస్థాన్ విద్యార్థి పాతవాడ్ లతీఫీ (30) వ్రాసిన "దాదేరి" అనే నాటకానికి ఈ జ్ఞానపీఠం వచ్చింది

"హాటాన్" "గుడ్ బైచార్లీ" వంటి నవీన నవలకు ప్రిన్స్‌ప్లే వ్రాసిన ప్రముఖ రచయిత, నాటకకర్త హారిక్రిట్టు ఈ జ్ఞానపీఠాల కార్యక్రమం నిర్వాహకులు చేశారు. వివిధదేశాల విద్యార్థులకు అమెరికాకు మధ్య సాంస్కృతిక అనుబంధం పెంపొందించడం ఈ జ్ఞానపీఠాల లక్ష్యం.

కుమారి కావేరి ఈ జ్ఞానపీఠము క్రింద 2000 డాలర్ల రొక్కం ఇస్తారు. ఈమె వయస్సు 28 సంవత్సరాలు. ఈ ధర్మసమ్రదాయములో ఇద్దరు కాలిఫోర్నియా రాష్ట్రానికి చెందినవారు పరస్పరానుబంధం పెంపొందించుకొనటం ఈ గ్రంథకు ఇతివృత్తం.

కాలిఫోర్నియా యూనివర్సిటీ అధ్యాపకులతో నిర్వాహకులు నిర్వహించిన న్యాయనిర్ణేతలు ఈ జ్ఞానపీఠార్హమైన రచనలను ఎన్నికచేశారు. ఈ న్యాయనిర్ణేతలలో కవులు ఇంగ్లీషు అధ్యాపకులు వున్నారు.

హరియానా శాసనసభ్యుల రాజీనామాల ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూన్ 27

కేంద్రనాయకత్వ సూచనపై, హరియానా ప్రాంత శాసనసభ్యులు తమ పత్రాలను రాజీనామా నివ్వటం మానుకున్నట్లు పంజాబు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ భగవత్ దయాళ్ శర్మ ప్రకటించారు.

జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా, ఆందోళన చేయరాదని కేంద్రం సూచించినట్లుకూడా వివరించారు

వీరి సూచనలను అనుసరించి, హరియానా శాసనసభ్యులు రాజీనామాలు నివ్వటం మానుకొన్నారు.

అక్టోబరు నుండి బొంబాయిలో టాక్సీరేట్ల హెచ్చింపు

బొంబాయి, జూన్ 27

అక్టోబర్ 1వ తేదీనుండి బొంబాయిలో టాక్సీరేట్లు 20 శాతం పెంచబడుతవి. ఇప్పటికన్నా టాక్సీలో మరొకరిని ఎక్కువమందినుకానివెళ్ళేందుకు అనుమతి ఇవ్వబడుతుంది. చిన్న టాక్సీలో ఆయితే నలుగురిని, పెద్ద టాక్సీలో ఆయితే ఐదుగురిని కూర్చోపెట్టుటకు వచ్చును.

ఇండియాకు ప్రణాళికేతర సహాయం

ప్రకటనలో జాప్యానికి కారణం

న్యూఢిల్లీ, జూన్ 27

భారత సహాయక దేశాలు కొన్ని తాము భారత దేశానికి ఇవ్వవలసిన సహాయాన్ని గూర్చి నిర్ణయించినంతగా సహాయపడ డానికి అంగీకరించకపోవడం అందువలన వర్తమాన ఆర్థిక సంవత్సరములో ప్రణాళికలో చేర్చిన పథకాలకై 900 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించడంలో జాప్యం జరిగిందని తెలుస్తున్నది.

బెంగుళూరు-పూనా మెయిల్ అటకాయింపు ప్రయత్నం

పోలీసు కాల్పులలో ఒకని మృతి, మరొకరికి గాయాలు

మద్రాసు, జూన్ 27

హరిహర్ రైల్వేస్టేషన్‌లో బెంగుళూరు పూనా మెయిలును ఆపడానికి ప్రయత్నించిన ఉద్రిక్త జన సమూహాన్ని చెదరగొట్టుటకు పోలీసులు కాల్పులు జరుపగా ఒకరు చనిపోయారు. మరొకరు గాయపడినారు. జనసమూహము రాళ్ళురువ్వడం వలన ఒకపోలీస్ మాంత్రికుడు గాయపడినాడు. కొందరు పోలీసు కానిస్టేబుల్ కు గాయాలు తగిలాయి. లాఠీచార్జీ వలన ఫలితం కానరాకపోవడం పోలీసులు కాల్పులు జరిపారు.

కీలక సంహారకాలు చలే విమానానికి స్వల్ప ప్రమాదం

హైదరాబాదు జూన్ 27

రామగుండం జిల్లా కరీంపూర్ వద్ద పాకిస్తాన్ కీలక సంహారకాల చల్లడములో నిమగ్నమైఉన్న సైవర్ ఎయిర్ కార్గో ఈనెల 25 కూలి ఒక విమానానికి స్వల్ప నష్టం కలిగింది. సైనికుడు ప్రమాదం నుండి బయటపడినాడు.

పేరు మార్పు

వెంకటేశ్వరరావు కుమారుడు శ్రీ గొట్టిపాటి బాబూరావు వయస్సు 30 సం॥ హైదరాబాద్ సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో పనిచేయుచున్న నేను "ఆనందకుమార్ గా" పేరు మార్చుకొనే ఉద్దేశ్యంతో వున్నానని ప్రజలకు తెల్పుచున్నాను.

ఇంటర్ సెంట్రల్ రైల్వే ప్రకటన

ఎక్స్-కుర్లర్గా నుండి బాదిందర్ కు బాగన్‌లోడ్స్ పై బిల్లీ త్వరితరవాణా పర్యేసు 1.7.66 నుండి అమలు జరుగును. బుకింగ్ రోజు మినహా రవాణా సమయము 4 రోజులు వుండును.

దిగువ సదాహరించిన రవాణా అంశములకు యీ పథకం వర్తించదు.

(ఎ) చిన్న బాటిలో మాదకాలు (బి) అయిలీగూడ్స్ (సి) అపాయ మైన గూడ్స్ (డి) ప్రేలుడు వస్తువులు (ఇ) కారీ మరియు ఎక్కువ సైజు కన్సయిన్మెంట్స్ (ఎఫ్) కీలక పవర్ కాపర్ వైర్ కన్సయిన్మెంట్స్ (జి) పైడింగ్ మరియు పైడింగ్ నుండి బుక్ చేసిన కన్సయిన్మెంట్స్.

ఈ త్వరిత రవాణా సర్వీసు వారంలో ప్రతి గురువారం నిర్వహించబడుతుంది. రవాణాబాగన్‌లోడ్ క్లిప్పర్ సర్వీసు బుకింగ్‌కు ఒక రోజు ముందుగానేయవలెను. నియమితమైన బుకింగ్ రోజు అనగా గురువారం బాగన్ సప్లయి వుండును.

ఈ పథకం క్రింద బుక్ చేయబడిన కన్సయిన్మెంట్‌కు కనీసం 80 పైసలు చార్జీ నిబట్టి మొత్తం ఫ్రయిట్ పైసా రూపాయికి 8 పైసలు మామూలు త్వరిత రవాణాచార్జి వుండును. ఈ సర్వీసు నడుపుటకు సంబంధించిన ఇతర వివరములు గూడ్స్ క్లెయిమ్ మాస్టర్ నుండి పొందవచ్చును

ద్రాక్షతోట అమ్మకం

హైదరాబాద్ కార్వాన్ సమీపమున గోల్కొండ ఖిలా మెయిన్ రోడ్ పైన నగరంలో 8½ ఎకరముల భూమి దానిమట్టూ నివాస గృహములు, ప్రవహించే గోడ, పెద్ద బావి, బెలిఫోన్ విద్యుత్ వల్లా మొదలగు అధునాతనమైన వసతులు కలిగి యున్నట్టి అమ్మకము వస్తువు లభించును.

సంప్రదించండి:
ఫోన్: 45402
ఈ పై అడ్రసుకువచ్చి స్వయంగా తెలుసుకోవచ్చును.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు మెసర్స్ దక్షిణ రేయ లో అపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బ్లాక్ నెం. 8 వార్డు నెం. 8 యాకుత్‌పూరాలో సర్వే నెంబర్లు 145/2, 3, 4 నుండి 15 ఎకరముల ప్లాటు సంఖ్య (1) శ్రీ శ్రీ దత్తం అప్పుడాబాయి భార్య శ్రీమతి దత్తం రాజమణి దేవి (2) హైదరాబాద్ గౌరిగూడ నివాసిని జి. కార్డ పరాపు భార్య శ్రీమతి ఎస్. పద్మసాదిబాయి మంజూరుకు నిశ్చయించుకొని అభ్యంతరాలు తెల్లంచియున్నారు.

కావున పైన పేర్కొన్న అస్తి ఎవరికయిన విరుద్ధమైన హక్కు అభ్యంతరములు వుండినయెడల అట్టివారు వారంరోజుల లోపు దిగువ సంతకం చేసినవారితో సంప్రదించగలరు. ఏవిధమైన అభ్యంతరములు రానియెడల అమ్మకం రిజిస్ట్రేషన్ పూర్తి చేయబడుతరువాత ఎట్టి అక్షేపణలు చెల్లవు.

జి. వేదాంతరావు
4-8-410, స్టూడెంట్, హైదరాబాద్-1.
తేది: 26-6-66

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 27-6-1966

వాయిదాపడినట్టి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం 1966 జూన్ 28 మంగళవారం పగలు 8.00 గం॥ దారుస్సలాంలోని కార్పొరేషన్ హాలులో జరుగుతుంది. చర్చనీయాంశాలు తేది 17-5-66 నాటి ఎజెండా నెం. 85 లోని ఐటమ్ నెం. 2 నుండి 88 వరకు

కార్యదర్శి

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పబ్లిక్ నోటీసు

మీర్ జుమ్‌లా రెవ్యు చేలాలమ్ గ్రామంలోగల సర్వేనెంబర్లు 1, 2, 3, 110, 111, 112, 113, 114 మరియు 211 మరియు 218 మొత్తం 21 ఎకరాలు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందినవని ఇందుమూలముగా ప్రజలకు తెలియ చేయడమైనది.

పై భూములలో పూర్తిగా కాని లేక కొంతభాగముగాని ఎవరికయినా అమ్మిన లేక కొన్నవారు స్వంతబాధ్యత పైనే అందువల్లనిర్పడు కష్టనష్టములకు పొందవలసి ఉంటుంది. రహమతుమాహెల్కన్ ఉర్దూదినపత్రికలో 22-6-1966 లో చేయబడిన అమ్మకం ప్రకటన రాజలింగం మరియు ఎస్. కరీముల్లా మధ్య భూమిలోనగోలు సందర్భంగా చేయబడిన దానిని పురస్కరించుకొని ఈ ప్రకటన చేయబడినది.

అజిత్ సింగ్, ఐ ఎ ఎస్.
కమిషనర్

భారత ప్రభుత్వ అధీన విధానము

మారలేదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ వివరణ

హైదరాబాద్ మార్చి 27

యుద్ధ చర్యలవంటి వానిని నిరసించి, జనీవా ఒప్పందాన్ని అమలు పరచుటకు ప్రజాస్వామ్యపు పోరాటశక్తి ఒక్కటే, వియత్నాం సమస్యా పరిష్కారానికి మార్గమని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

వియత్నాం సమస్యయెడల భారత ప్రభుత్వ వైఖరి ఇదేనని తెలుపుతూ, ఉత్తర-దక్షిణ వియత్నాంలు, విముక్తి సంఘటన ప్రతినిధుల సంప్రదింపులు జరపాలని వారు సూచించారు.

ప్రభుత్వం అధీన విధానం క్రమంగా దారితప్పుతున్నదన్న ప్రతిపక్షాల విమర్శలను వ్యతిరేకించారు. ప్రస్తావి చగా, వియత్నాం సమస్యపై వివరాలు వివరంగా చెప్పటం ఆశ్చర్యకరమని, శ్రీస్వరణ్ సింగ్ అన్నారు. వియత్నాం సమస్యకు సైనిక పరిష్కారం లేదని తాము చెప్పామన్నారు. ప్రతిపక్షాలవారు అతిశయోక్తులని తోసివేశారు.

వియత్నాంకు యుద్ధానికి పరికరాలను ఎగుమతి చేయలేదని అన్నారు.

Edited printed and published by N. Narothamareddy M. A. for the Golkonda publications, Ltd at Golkonda printing press Hyderabad (A.P.)